ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
ఆదివారం 12-07-2026 పేజీలు : 16

## హత్యాయత్నం కేసులో నలుగురు అరెస్ట్..

### ప్రధాన నిందితుడు పరారీలో

బెల్లంపల్లి, జూలై 11 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లిలో జరిగిన హత్యాయత్నం కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కాంట్రాక్టర్ బస్తీకి చెందిన బత్తి సంతోష్, అతని స్నేహితుడు సాగర్‌పై ఈ నెల 5న రాయల్ బార్ అండ్ రెస్టారెంట్‌లో జరిగిన వాగ్వాదం అనంతరం బ్రదర్స్ బేకరీ సమీపంలో కత్తితో దాడి జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో సంతోష్‌కు ఛాతిపై, సాగర్‌కు చేతిపై గాయాలయ్యాయి. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు శనివారం కొత్త బస్టాండ్ సమీపంలో అచ్చు శివకుమార్ (ఏ2), ఒడ్డి వెంకటేష్ (ఏ3), మహ్మద్ అబిద్ (ఏ4), తిప్పని లరాజు (ఏ5)లను అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు రాసబత్తుల గణేష్ (ఏ1) పరారీలో ఉన్నట్లు తెలిపారు. పట్టణంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాసరావు హెచ్చరించారు.

## అమర గానకోకిల ఎస్. జానకి గారికి

# అశ్రు నివాళి....

### సిరిమల్లె పువ్వు వాడిపోలేదు...

తరతరాలు చెరగని మాధుర్యంతో పరిమళిస్తూనే ఉంటుంది.
అలాగే ఎస్. జానకి గారి స్వరం కూడా కాలాన్ని దాటి శాశ్వతంగా మార్మోగుతూనే ఉంటుంది.
భారతీయ సినీ సంగీత ప్రపంచం ఓ అపూర్వ గాన మణిని కోల్పోయింది.
దివికి ఎగసిన గానకోకిల, కోట్లాది హృదయాలను తన మధుర గానంతో పరవశింప జేసిన ఎస్. జానకి ఇక భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆమె ఆలపించిన ప్రతి గీతం సంగీతాభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుంది.
ఎస్. జానకి అనేది కేవలం ఒక పేరు కాదు. అది సంగీత సరస్వతి ప్రసాదించిన అమృత స్వరం,
పసిపాప నవ్వులోని అమాయకత్వం, తల్లి జోలపాటలోని మమకారం,
ప్రేమలోని మాధుర్యం, విరహంలోని వేదన, భక్తిలోని పవిత్రత,
ఈ భావాలన్నింటినీ ఒకే గళంలో పలికించిన అపూర్వ గాయని ఆమె.
ఆమె ఆలపించిన ప్రతి పాట ఒక స్వరకల్పన మాత్రమే కాదు,
అది మనసును తాకే అనుభూతి. ప్రతి పదానికి ప్రాణం పోసి, ప్రతి రాగానికి భావాన్ని అద్దిన మహోన్నత గానకళాకారిణి. అందుకే తరాలు మారినా, కాలం గడిచినా ఆమె పాటలు నిత్యనూతనంగా వినిపిస్తూనే ఉంటాయి,
తెలుగు సహా దక్షిణ భారతీయ భాషలన్నింటి లోనూ వేలాది గీతాలకు ప్రాణం పోసిన ఆమె, సంగీతాన్ని ప్రజల జీవితంలో ఒక భాగంగా మలిచారు.



ప్రముఖ నేపథ్యగాయని ఎస్ జానకి మైసూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో మరణించారు...

13 పేజీలో...

## ఒవైసీ విద్యాసంస్థల వ్యవహారంపై ప్రభుత్వానికి

# హైకోర్టు చురకలు

-ఎఫ్‌టీఎల్‌లో లేదన్న నివేదికపై అసంతృప్తి
-హైడ్రా, హెచ్ఎండీఏ, మున్సిపల్ శాఖల తీరుపై ఆగ్రహం
-స్టేటస్ కో ఉత్తర్వులు ఎత్తివేత.. తదుపరి విచారణకు సమగ్ర నివేదికలు కోరిన న్యాయస్థానం

3 పేజీలో...

## ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణలో బీ.ఎల్.ఏలు క్రియాశీలకంగా వ్యవహరించాలి

– కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచన

13 పేజీలో...

## ఉరివేసుకుని యువతి మృతి



14 పేజీలో...

## ఓటర్లకు కీలక సూచన...

### ఫారాలు వెంటనే సమర్పించండి

- ఎస్ఐఆర్--2026 ప్రత్యేక సవరణలో వేగం
- బీఎల్‌వోలు అందజేసిన ఎన్యుమరేషన్ ఫారాలు రెండు, మూడు రోజుల్లో అప్పగించాలి
- గడువులోగా సమర్పించిన వారికే డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో స్థానం
- ఆలస్యం చేస్తే ఓటరు జాబితాలో పేరు కోల్పోయే అవకాశం
- దుండిగల్ సర్కిల్ ఓటర్లకు డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరణ్ విజ్ఞప్తి

2 పేజీలో...

## ఉద్యోగులకు

# గుడ్ న్యూస్..

- జులై 15 నుంచి ఈహెచ్ఎస్ హెల్త్ కార్డుల అమలు!
- రిటైర్డ్ ఒకేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఏడబోయినశ్రీనివాస్ రెడ్డి

అక్కన్నపేటజీబశ్రీ 11 విజన్ ఆంధ్ర : తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త అందించింది. ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) హెల్త్ కార్డులను జులై 15 నుంచి అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)తో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈహెచ్ఎస్ అమలుతో ఉద్యోగులు, పెన్షనర్లు ఎంపిక చేసిన ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు పొందవచ్చు.

# అరుదైన ఘనత



**చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5.5 కేజీల శిశువు జననం**

చర్ల, జులై 10 (విజన్ ఆంధ్ర) చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అరుదైన ఘటన చోటు చేసుకుంది, వైద్యుల సమర్థవంతమైన కృషి వల్ల 5.5 కేజీల బరువున్న ఆరోగ్యవంతుడైన మగబిడ్డకు సాధారణ ప్రసవం (నార్మల్ డెలివరీ) జరిగింది, ఇంత ఎక్కువ బరువున్న శిశువుకు సాధారణ ప్రసవం జరగడం వైద్యరంగంలో విశేషంగా నిలుస్తుంది,

ఈ అరుదైన ప్రసవాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో చర్ల పీహెచ్‌సీకి చెందిన డాక్టర్ హారిక, స్టాఫ్ నర్సులు సుశీల, ఉమారాణిలు కీలక పాత్ర పోషించారు. అత్యంత క్లిష్టమైన ఈ డెలివరీని ఎంతో చాకచక్యంగా నిర్వహించిన వైద్య బృందాన్ని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు, ప్రస్తుతం తల్లీబిడ్డలిద్దరూ క్షేమంగా ఉన్నారు, ఈ అరుదైన ప్రసవం విజయవంతం కావడంతో చర్ల పీహెచ్‌సీ సిబ్బందిపై స్థానికులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

# ఏఎమ్మార్ కు కృతజ్ఞతలు తెలిపిన టిప్పర్ అసోసియేషన్



మల్హర్, జూలై 11 విజన్ ఆంధ్ర :మండల కేంద్రమైన తాడిచర్ల నుండి నాగులమ్మ మూల వరకు వెళ్లే ప్రధాన రహదారిపై ఇటీవల భారీగా గుంతలు ఏర్పడ్డాయి. దీనివల్ల ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మల్హర్ టిప్పర్ అసోసియేషన్ సభ్యులు ఏఎమ్మార్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లారు. టిప్పర్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు ఏఎమ్మార్ యాజమాన్యం తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన రోడ్డుపై ఉన్న భారీ గుంతలను మట్టి, గ్రావెల్‌తో పూడ్చి వేయించి రహదారిని పునరుద్ధరించింది. వాహనదారుల ఇబ్బందులను గుర్తించి వెంటనే సానుకూలంగా స్పందించినందుకు ఏఎమ్మార్ యాజమాన్యానికి టిప్పర్ అసోసియేషన్ మాలహర్ మండల అధ్యక్షులు లకావత్ సవేందర్ తో పాటు ఎండి తాజోద్దీన్ తదితరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొండగట్టు అంజన్న చెంత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు

మల్యాల, జూలై 11 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రికి దేవస్థాన అధికారులు, అర్చక స్వాములు పూర్ణకుంభంతో సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు.?మంత్రి లక్ష్మణ్ కుమార్ ముందుగా శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని, మూలవిరాట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ క్షేత్రపాలకుడైన శ్రీ బేతాళస్వామి వారిని కూడా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.దర్శనానంతరం ఆలయ మండపంలో అర్చకులు మంత్రికి వేదాశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఎస్. అంజనారెడ్డి మంత్రికి స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి, శాలువాతో ఘనంగా సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్, రాజేందర్



రెడ్డిలతో పాటు రక్షణ ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ ఎస్సై సందీప్, ఏఎస్సై రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లకు కీలక సూచన... ఫారాలు వెంటనే సమర్పించండి

-ఎస్ఐఆర్--2026 ప్రత్యేక సవరణలో వేగం

-బీఎల్‌వోలు అందజేసిన ఎన్యుమరేషన్ ఫారాలు రెండు, మూడు రోజుల్లో అప్పగించాలి

-గడువులోగా సమర్పించిన వారికే డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో స్థానం

-ఆలస్యం చేస్తే ఓటరు జాబితాలో పేరు కోల్పోయే అవకాశం

-దుండిగల్ సర్కిల్ ఓటర్లకు డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరణ్ విజ్ఞప్తి




దుండిగల్, జులై 11 (విజన్ ఆంధ్ర) : ఓటు హక్కును పరిరక్షించుకోవాలంటే బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌వోలు) అందజేసిన ఎన్యుమరేషన్ ఫారాలను నిర్దేశిత గడువులోపు తప్పనిసరిగా సమర్పించాలని దుండిగల్ డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏఈఆర్ఓ) డాక్టర్ ఎస్. వెంకట మణికరణ్ ఓటర్లకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)--2026 కార్యక్రమంలో భాగంగా ఈ సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో భాగంగా బీఎల్‌వోలు ఇప్పటికే ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అందజేయాలని సూచించారు. ఫారాల్లో నమోదైన వివరాల ఆధారంగానే డ్రాఫ్ట్ ఓటరు జాబితా రూపొందించబడుతుందని అధికారులు తెలిపారు. గడువులోగా సరైన వివరాలతో ఫారాలు సమర్పించిన వారి పేర్లనే డ్రాఫ్ట్ జాబితాలో చేర్చనున్నట్లు స్పష్టం చేశారు. నిర్లక్ష్యం చేసి ఫారాలు సమర్పించని వారి పేర్లు జాబితాలో లేకపోయే అవకాశముందని హెచ్చరించారు. దుండిగల్ సర్కిల్ పరిధిలోని ప్రతి ఓటరు ఈ ప్రక్రియను బాధ్యతగా తీసుకుని తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు వెంటనే స్పందించాలని డాక్టర్ ఎస్. వెంకట మణికరణ్ కోరారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఓటర్లకు బీఎల్‌వో వివరాలు తెలుసుకోవాలన్నా, నమోదు ప్రక్రియపై సందేహాలు ఉన్నా ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు.

# విధుల్లో క్రమశిక్షణ.. సేవలో మానవత్వం

- సైబర్ భద్రతకు సాంకేతికతను ఆయుధంగా మలిచిన జీడిమెట్ల ఎస్‌హెచ్‌వో గడ్డం మల్లేష్
- 'క్రైమ్ ఫ్రీ ఇండియా' యూట్యూబ్ వేదికగా లక్షల మందికి సైబర్ అవగాహన
-120కిపైగా ప్రశంసాపత్రాలు, జాతీయ స్థాయిలో ఫిక్కీ స్మార్ట్ పోలీసింగ్ అవార్డు
-150కుపై గా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు నేర నివారణపై చైతన్యం
- 'భద్రమైన సమాజమే లక్ష్యం' అనే సంకల్పంతో ముందుకు సాగుతున్న పోలీసు అధికారి




కుత్బుల్లాపూర్, జూలై 11 (విజన్ ఆంధ్ర); ఖాకీ యూనిఫాం ధరించడం ఒక బాధ్యత అయితే.. ఆ బాధ్యతను ప్రజా సేవగా మలచడం ఒక నిబద్ధత. అలాంటి నిబద్ధతతో పోలీసు విధులను నిర్వర్తిస్తూ, సాంకేతికతను ప్రజా ప్రయోజనాలకు వినియోగిస్తూ సైబర్ నేరాల నివారణలో విశేష కృషి చేస్తున్న అధికారి జీడిమెట్ల పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో) గడ్డం మల్లేష్. విధుల్లో క్రమశిక్షణ, ప్రజలతో సాన్నిహిత్యం, నేరాల నియంత్రణలో సమర్థత, అవగాహన కార్యక్రమాల్లో చురుకుదనం వంటి లక్షణాలతో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. 2009 బ్యాచ్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పోలీసు శాఖలో చేరిన గడ్డం మల్లేష్, హైదరాబాద్ నగర పోలీసు పరిధిలో లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్, ఎకనామిక్ ఆఫెన్సెస్ వింగ్ (ఈఓడబ్ల్యూ), సైబర్ క్రైమ్ వంటి కీలక విభాగాల్లో సేవలందించారు. నేర పరిశోధన, ఇంటెలిజెన్స్ సేకరణ, సైబర్ మోసాల దర్యాప్తులో విశేష అనుభవాన్ని సంపాదించారు. 2023లో ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొంది మాదాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా సేవలందించిన అనంతరం ప్రస్తుతం సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రజల్లో సైబర్ భద్రతపై చైతన్యం కల్పించాలనే లక్ష్యంతో ఆయన ప్రారంభించిన 'క్రైమ్ ఫ్రీ ఇండియా' యూట్యూబ్ ఛానల్ విశేష ఆదరణ పొందింది. సైబర్ మోసాలు, డిజిటల్ భద్రత, చట్టపరమైన అవగాహన, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు వంటి అంశాలపై సులభమైన భాషలో వీడియోలు రూపొందిస్తూ ప్రజలకు మార్గనిర్దేశం చేస్తున్నారు. ఈ ఛానల్‌కు లక్ష మందికి పైగా సబ్‌స్క్రైబర్లు ఉండటం విశేషం. విధుల్లో చూపుతున్న ప్రతిభకు గుర్తింపుగా ఆయనకు 120కిపైగా ప్రశంసాపత్రాలు, పురస్కారాలు లభించాయి. వినూత్న పోలీసింగ్ సేవలకు గాను దేశంలోని ప్రతిష్ఠాత్మక ఫిక్కీ స్మార్ట్ పోలీసింగ్ అవార్డు కూడా అందుకున్నారు. ఇది ఆయన సేవలకు లభించిన జాతీయ స్థాయి గుర్తింపుగా నిలిచింది. పోలీసింగ్ అంటే కేవలం నేరస్థులను పట్టుకోవడమే కాదని, నేరాలు జరగకుండా సమాజాన్ని చైతన్యపరచడమే అసలైన పోలీసింగ్ అనే భావనతో గడ్డం మల్లేష్ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 150కుపైగా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, మహిళల భద్రత, రోడ్డు భద్రత, బాధ్యతాయుత పౌరసత్వం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజా భద్రతకు ప్రాధాన్యం, సేవా దృక్పథం, సాంకేతికత వినియోగం, కమ్యూనిటీ పోలీసింగ్‌పై నమ్మకంతో పనిచేస్తున్న గడ్డం మల్లేష్ సేవలు పోలీసు శాఖకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. నేర రహిత సమాజ నిర్మాణమే తన లక్ష్యమని భావిస్తూ ఆయన కొనసాగిస్తున్న కృషి ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోంది.

# ఎన్యూమరేషన్ ఫారాలను నింపేందుకు ప్రత్యేక క్యాంపు

## - ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
## - సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్



జన్నారం, జులై 11 (విజన్ ఆంధ్ర) : ఎన్యూమరేష న్ ఫారాలను నింపేందుకు ప్రత్యేక క్యాంపు ఏర్పా టు చేశామని గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సర్పంచ్ జక్కు సుష్మ భూ మేష్ సూచించారు. ఓటర్ సవరణ కార్యక్రమంలో భాగంగా జన్నారం మండలంలోని పోనకల్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపును శనివారం రోజున సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఓటర్ ల యొక్క సమస్యలను తెలుసుకొని తగు సలహాలు సూచన లు చేశారు. చదువురాని వారి ఓటర్ సవరణ పత్రా లను పూర్తి చేసి వారి ఓటు హక్కును కాపాడాలని అధికారులకు సూచించారు. ఎన్యూమరేషన్ ఫారా లను నింపాడం రాని వారు గ్రామపంచాయతీ కా ర్యాలయంలో బిఎల్ ఓ ల ద్వారా పూర్తి చేయించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ స ర్పంచ్ జక్కు భూమేష్, వార్డు సభ్యులు ,పంచాయ తీ కార్యదర్శి రాహుల్, బిల్ కలెక్టర్ అనిల్ కుమార్, రజాక్, శ్రీకాంత్ ,మహేందర్, ప్రవీణ్, రవి, గ్రామపం చాయతీ సిబ్బంది వినోద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కరకాల శంకర్ కు కళాకారుల ఘన నివాళి

## సినీ కవి గాయకులు తెల్లం మురళి మధు

అక్కన్నపేట జూలై 11 విజన్ ఆంధ్ర : ప్రజా చైతన్యం కొసం సామాజిక జానపద గీతాలు రచనలు చేసిన మండలంలోని నకేరకొమ్ముల గ్రామానికి చెందిన కరకాల శంకర్ హఠాత్ మరణం కళారంగానికి శంకర్ కుటుంబానికి అత్యంత తీరని లోటని సిని గేయ రచయిత సీనియర్ గాయకులు తెల్లం మురళి మధు అన్నారు. శనివారం నాడు కరకాల శంకర్ దశదిన కర్మ సందర్భంగా కుటుంబ సభ్యులు కళాకారులు ఏర్పాటు చేసిన సంతాప సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై తెల్లం మురళి మధు మాట్లాడుతూ దేశంలో న్యాయం కోసం నలిగి పోతున్నా ప్రజల చైతన్యం కలిగించేందుకు కరకాల శంకర్ రాసిన పాటలు సాహిత్యం మరువలేనిదని ఆయన గుర్తు చేశారు. శంకర్ మరణించిన ఆయన రాసిన పాటలు సాహిత్యం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. కరకాల శంకర్ రాసిన పాటలను హుస్నాబాద్ కు చెందిన టివి,రెడియో జానపద సినీయర్ గాయకులు గడిపె మల్లేశ్ పాడి వినిపించడంతో కుటుంబ సభ్యులు బంధువులను కంటతడి పెట్టించాయి.
కరకాల శంకర్ తొ గత 3 దశాబ్దాలకు పైగా ఉన్న అనుబంధం కలిసి పాడిన పాటలు తెలంగాణ ఉద్యమ ప్రజా పోరాటాలు గత స్మృతులను గడిపె మల్లేశ్ గుర్తు చేసి కరకాల శంకర్ మరణం ప్రజలకు అత్యంత తీరని లోటని గడిపె మల్లేశ్ అన్నారు.
ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జెసి కొ-చైర్మన్ డ్యాగల సారయ్య కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ అధ్యక్షులు వెన్న రాజు, నాయకులు కొడముంజ మహెందర్,కరకాల శంకర్ సతీమణి స్వరూప,కుమార్తె కప్పల,శివాణి, కప్పల మనోహర్, కుమారులు చరణ్,కిరణ్, కుటుంబ సభ్యులు కరకాల కొమురయ్య మాసం రాజవ్వ, కరకాల రాజయ్య మాసం బాలయ్య, కరకాల కిష్టయ్య, కాయిత రాందాస్, కరకాల శ్రీనివాస్, ఎత్తు పద్మ, కరకాల శంకర్ ముద్దమల్ల కౌసల్య, కరకాల పద్మ, ముద్దమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఒవైసీ విద్యాసంస్థల వ్యవహారంపై ప్రభుత్వానికి హైకోర్టు చురకలు

**-ఎఫ్‌టీఎల్‌లో లేదన్న నివేదికపై అసంతృప్తి**
**-హైడ్రా, హెచ్ఎండీఏ, మున్సిపల్ శాఖల తీరుపై ఆగ్రహం**
**-స్టేటస్ కో ఉత్తర్వులు ఎత్తివేత.. తదుపరి విచారణకు సమగ్ర నివేదికలు కోరిన న్యాయస్థానం**




కుత్బుల్లాపూర్, జూలై 11 (విజన్); సల్కం 1 చెరువు పరిధిలోని ఫాతిమా ఒవైసీ విద్యాసంస్థ భవన నిర్మాణంపై తెలంగాణ హైకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా ప్రభుత్వ శాఖల తీరుపై న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. రెవెన్యూ, నీటిపారుదల శాఖలు సమర్పించిన నివేదికలో సదరు భవనం ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) పరిధిలో లేదని పేర్కొనడాన్ని హైకోర్టు ప్రశ్నించింది. విచారణ సందర్భంగా చెరువు మ్యాప్‌లను పరిశీలించిన న్యాయస్థానం, ఆక్రమణ జరిగినట్లు కనిపిస్తున్నప్పుడు సంబంధిత అధికారులు ఏ ఆధారాలతో ఎఫ్‌టీఎల్‌లో లేదని నివేదిక ఇచ్చారని ప్రశ్నించింది. గతంలో నమోదైన ఎఫ్‌టీఎల్ సరిహద్దులు ప్రస్తుతం ఎలా మారాయని, వాటిని తగ్గించేందుకు ఎలాంటి అధికారిక ప్రక్రియ అనుసరించారో వివరించాలని ఆదేశించింది. చెరువుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా ఈ వ్యవహారంలో ఎలాంటి చర్యలు తీసుకుందో స్పష్టం చేయాలని న్యాయస్థానం కోరింది. అలాగే హెచ్ఎండీఏ, మున్సిపల్ శాఖలు పూర్తి స్థాయి నివేదికలు సమర్పించకపోవడాన్ని కూడా తీవ్రంగా తప్పుబట్టింది. చట్టం అందరికీ సమానంగా వర్తించాలన్న సూత్రాన్ని గుర్తుచేసిన న్యాయస్థానం, అక్రమ నిర్మాణాల విషయంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అధికారులు వ్యవహరించాలని స్పష్టం చేసింది. సంబంధిత శాఖలు సమగ్ర నివేదికలతో తదుపరి విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఇదే అంశానికి సంబంధించిన మరో పిటిషన్ ఇప్పటికే మరో బెంచ్‌లో విచారణలో ఉన్న నేపథ్యంలో, ఈ కేసులో గతంలో మంజూరైన స్టేటస్ కో ఉత్తర్వులను హైకోర్టు ఎత్తివేసింది. తదుపరి విచారణలో పూర్తి వివరాలను సమర్పించాలని అధికారులను ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

# జీడిమెట్లలో వైభవంగా కట్ట మైసమ్మ-బంగారం మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠ

**- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు**
**-ఆలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని వ్యాఖ్య**
**-గ్రామాభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం అమ్మవారిని ప్రార్థించిన నాయకులు**

జీడిమెట్ల, జులై 11 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల గ్రామంలో శ్రీ కట్ట మైసమ్మ--బంగారం మైసమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ కట్ట మైసమ్మ, బంగారం మైసమ్మ అమ్మవారు గ్రామదేవతలుగా భక్తులను ఎల్లప్పుడూ కాపాడుతూ ప్రజలకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలు ప్రసాదిస్తారని పేర్కొన్నారు. ఆలయాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తి భావాన్ని, ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో జీవించాలని, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ మహోత్సవంలో సాయిబాబా నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భాస్కర్ రెడ్డి,



జీడిమెట్ల మత్స్యశాఖ అధ్యక్షుడు కృష్ణ ముదిరాజ్, వీరేశ్, మల్లేష్, లక్ష్మణ్, రామకృష్ణ, గణేష్ రాజు, నాగేష్, బాల మల్లేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి పారవశ్యంతో సాగింది.

# మహాదేవపురంలో రూ.37 లక్షల సీసీ రోడ్ల పనులకు శ్రీకారం

-మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన
-ప్రతి కాలనీకి మౌలిక వసతులే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
-ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
-మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మరిన్ని నిధులు తీసుకొస్తాం
-కుత్బుల్లాపూర్ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తానన్న మాజీ ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్, జూలై 11 (విజన్ ఆంధ్ర): గాజులరామారం సర్కిల్ పరిధిలోని మహాదేవపురం డివిజన్‌లో అంతర్గత రహదారుల అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. డివిజన్‌లోని పలు కాలనీల్లో సుమారు రూ.37 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాదేవపురం డివిజన్‌లోని అన్ని కాలనీలు, బస్తీలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్న ఆయన, రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రతి కాలనీ సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చిరెడ్డి, మహాదేవపురం జనరల్ సెక్రటరీ ప్రసాద్ దుగ్యాల, ఉపాధ్యక్షులు రంగారావు, జగదీశ్వర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు మహేశ్వర్ రెడ్డి, దిలీప్ కుమార్, మల్లారెడ్డి, రామకృష్ణారెడ్డి, యాదగిరి చారి, నవీన్ కుమార్, వెంకట్ రెడ్డి, రాము, అక్షర జ్యోతి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎన్. పూలమ్మ, కాలనీవాసులు, మహిళా సంఘాల ప్రతినిధులు, పలు కాలనీల ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును పరామర్శించిన శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్

**-ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలపాలైన ఎమ్మెల్సీ**

**-శంభీపూర్ నివాసానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న డిప్యూటీ చైర్మన్**

**-త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన బండ ప్రకాష్ ముదిరాజ్**

**-పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు**



కుత్బుల్లాపూర్, జూలై 11 (విజన్ ఆంధ్ర): ఇటీవల వరంగల్ జిల్లాలోని కన్నెపల్లి రిజర్వాయర్ పర్యటనకు వెళ్తున్న సమయంలో మార్గమధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలపాలైన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ శ్రీ బండ ప్రకాష్ ముదిరాజ్ శనివారం శంభీపూర్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, ఆయన త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని ప్రజాసేవలో మునుపటిలాగే చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ప్రమాదం నుంచి స్వల్ప గాయాలతో బయటపడటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ వహించాలని సూచించారు.

ఈ భేటీలో ఇద్దరు నేతలు కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. అనంతరం పార్టీ కార్యకలాపాలు, ప్రజా సమస్యలు తదితర అంశాలపై కూడా చర్చించినట్లు సమాచారం.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొదలే మరుగుదొడ్డి... అంగన్వాడీ చిన్నారుల దుస్థితి



## సిరిపురం అంగన్వాడీ-3 కేంద్రంలో మూత్రశాల లేక తీవ్ర ఇబ్బందులు

మర్పల్లి, జూలై 11 (విజన్ ఆంధ్ర): మండలంలోని సిరిపురం గ్రామ అంగన్వాడీ-3 కేంద్రంలో మూత్రశాల సౌకర్యం లేకపోవడంతో చిన్నారులు, అంగన్వాడీ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరుగుదొడ్డి లేకపోవడంతో కేంద్రం పక్కనే ఉన్న చిన్న పొదలను కంచెగా ఏర్పాటు చేసి వాటినే మూత్ర విసర్జన కోసం వినియోగించాల్సిన పరిస్థితి నెలకొంది.ప్రతిరోజూ కేంద్రానికి వచ్చే చిన్నారులు పారిశుద్ధ్య వాతావరణం లేక ఇబ్బందులు పడుతుండగా, మహిళా సిబ్బంది కూడా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు స్పందించలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నప్పటికీ, సిరిపురం అంగన్వాడీ-3 కేంద్రంలో కనీస మూత్రశాల సౌకర్యం లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అంగన్వాడీ కేంద్రానికి శాశ్వత మూత్రశాల నిర్మించి, చిన్నారులు, సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# పార్టీ సేవలకు ప్రతిఫలం....

**జిల్లా కార్యదర్శిగా వాసరి యదమల్లు**

**- బీజేపీ సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా నంగునూరు మండలం మగ్దంపూర్ గ్రామానికి వాసరి యాదమల్లు**

నంగునూరు మండలం జూలై 11 విజన్ ఆంధ్ర భారతీయ జనతా పార్టీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శిగా సీనియర్ బీజేపీ నాయకుడు, నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన వాసరి యాదమల్లు నియమితులయ్యారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు, బీజేపీ రాష్ట్ర ఇంఛార్జి అభయ్ పాటిల్, బీజేపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చంద్రశేఖర్, మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన రావులు ఇటీవల బీజేపీ జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్, జిల్లాలోని ఇతర ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో సిద్ధిపేట జిల్లాలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. బీజేపీ బలోపేతానికి పలు సూచనలు చేశారు. వారి సూచనలు, బీజేపీ జిల్లా నాయకుల అభిప్రాయాల మేరకు బీజేపీ పూర్తి స్థాయి జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ కార్యవర్గంలో నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు వాసరి యాదమల్లు జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. మగ్దుంపూర్ గ్రామానికి చెందిన వాసరి యాదమల్లు బీజేపీ అధికారంలో లేనప్పుడు కార్యకర్తగా పార్టీ బలోపేతానికి కృషి చేశారు. నంగునూరు బీజేపీ నంగునూరు మండల శాఖ అధ్యక్షునిగా పార్టీ ఉనికిని కాపాడారు. బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా సేవలు అందించారు. తమ పార్టీలో చేరితే మంచి అవకాశాలు కల్పిస్తామని వివిధ పార్టీల నేతలు ఆహ్వానించినా తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి బీజేపీని వదిలి పెట్టలేదు. వాసర యాదమల్లు నిబద్ధతను గుర్తించిన అధిష్టానం బీజేపీ జిల్లా కార్యదర్శి పదవికి ఎంపిక చేసింది.

బీజేపీ బలోపేతానికి కృషి

– వాసరి యాదమల్లు, బీజేపీ జిల్లా కార్యదర్శి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి జిల్లాలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని బీజేపీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శిగా నియమితులైన వాసరి యాదమల్లు చెప్పారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బీజేపీ పాలనతో దేశ భద్రత సురక్షితంగా ఉంటుందని చెప్పారు. తనను జిల్లా కార్యదర్శిగా నియమించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు, మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన రావు, జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్, రాష్ట్ర ఇంఛార్జి అభయ్ పాటిల్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చంద్రశేఖర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చొప్పదండి విద్యాసాగర్, ఇందుకు సహకరించిన జిల్లా, మండల బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీజేపీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉ ండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.



# 1వ వార్డు అభివృద్ధే ధ్యేయం.. ప్రజాసేవే లక్ష్యం:

## – కౌన్సిలర్ దూత మల్లేష్

చేవెళ్ల, జులై 11 (విజన్ ఆంధ్ర) : 1వ వార్డు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తూ సమగ్రాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని 1వ వార్డు కౌన్సిలర్ దూత మల్లేష్ అన్నారు. శనివారం వార్డులోని మొండివాగు గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను తన సొంత నిధులతో చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలో దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు చేపట్టడంతో పాటు 60 కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయించామని, అదనంగా 30 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ లైన్ విస్తరణ పనులను పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తూ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

# అంజన్న క్షేత్రంలో వైభవంగా నూతన ముఖద్వారం ప్రారంభోత్సవం

## – పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, జూలై 11 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రధాన ముఖద్వారాన్ని స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం ఘనంగా ప్రారంభించారు.

ఆలయ పాత ముఖద్వారం శిథిలావస్థకు చేరడంతో, భక్తుల భద్రత, సౌకర్యం మరియు ఆలయ ఆధ్యాత్మిక సౌందర్యాన్ని పెంపొందించేలా దేవస్థాన అధికారులు ఈ నూతన ముఖద్వారాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి నూతన ముఖద్వారాన్ని భక్తులకు అంకితం చేశారు.

అనంతరం, కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ విశేషాలను ఆలయ ఈఓ ఎస్. అంజనారెడ్డి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పిస్తామని, మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆలయాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

?ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్. అంజనారెడ్డి, ఏఈఓ హరిహారనాథ్, సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, సునీల్, టెంపుల్ ఇన్స్పెక్టర్ అశోక్, ఆలయ అర్చకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాలను త్వరగా సమర్పించండి

### మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతవెంకట్‌రెడ్డి



చేవెళ్ల, జులై 11 (విజన్ ఆంధ్ర): ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ప్రతి అర్హ ఓటరు సద్వినియోగం చేసుకొని, ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాలను సంబంధిత బీఎల్‌వోలకు తప్పనిసరిగా అందజేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి సూచించారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా సమతవెంకట్ రెడ్డి మాట్లాడుతూ... పట్టణ ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చివరి వరకు వేచి చూడకుండా తమ ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాలను సంబంధిత బీఎల్‌వోలకు త్వరగా అందజేయాలని సూచించారు. ఏ ఒక్క అర్హ ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం హెల్ప్‌డెస్క్‌లో కొనసాగుతున్న ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి, మేనేజర్లు ఉమేందర్, వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్యాలలో అట్టహాసంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

- కొండగట్టు అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు.. కేక్ కట్ చేసిన బీజేపీ శ్రేణులు
- ధర్మూర్ క్యాంప్ వాల్మీకి ఆవాసంలో నిరుపేద పిల్లలకు అన్నదానం

మల్యాల, జులై 11 (విజన్ ఆంధ్ర): కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు మల్యాల మండల బీజేపీ అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కొండగట్టు అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేశారు. అనంతరం ధర్మూర్ క్యాంప్‌లోని వాల్మీకి ఆవాసం నిరుపేద పిల్లలకు అన్నదానం చేశారు. బండి సంజయ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సంకుర్తి తిరుపతి, గడ్డం మల్లేశం, బొట్ల ప్రసాద్, కొల్లూరు గంగాధర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కటకం లత, బీజేవైఎం అధ్యక్షుడు పొన్నగంటి గౌతం, గుగ్గిళ్ళ గంగరాజ్ దాసరి విజయ్ కుమార్, కుసుమ సాయికుమార్, వంశీ, హరీష్, అనిల్, పరశురాం, మైపాల్ రెడ్డి, పొన్నగంటి రమేష్‌లతో పాటు వివిధ గ్రామాలకు చెందిన బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## మీర్జాపూర్ లో ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

### ఆసుపత్రిలో పండ్ల పంపిణీ, సర్ కేంద్రం పరిశీలన




హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 11 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న నాయకుడని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో పలు అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల నిర్మాణం, సంక్షేమ పథకాల అమలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పేదల సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో కొనసాగుతున్న సర్ కేంద్రాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పరిశీలించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులను అడిగి నమోదు ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, పేర్ల మార్పులు, చిరునామా సవరణలు, తొలగింపులు వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకునేలా అధికారులు పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. ప్రజలు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా సరిచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొమ్మగాని సతీష్, పూదరి కిష్టయ్య, బైరి అరుణ్, భూతగడ్డపు బాలరాజు, పుట్ట కొమురయ్య, కొలిపాక కిరణ్, వంగ శ్రీనివాస్ రెడ్డి, సంపత్, కనకయ్య, మల్లయ్య, ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 2002లో చనిపోయిన వ్యక్తి... 2026లో రిజిస్ట్రేషన్ చేశాడా..?

- చనిపోయిన తండ్రి కోసం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎదురుచూపులు..!
- ఇంటికి వచ్చి ఓ గ్లాసు మంచినీళ్లు తాగి వెళ్లి ఉంటే బాగుండేది..!
- తహసీల్దార్ గౌతమ్ కుమార్ కార్యాలయాన్ని ప్రశ్నిస్తున్న కరపత్రం





చేవెళ్ల, జులై 11 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల తహసీల్దార్ గౌతమ్ కుమార్ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని బాధిత కుటుంబ సభ్యులు విడుదల చేసిన కరపత్రం, చేవెళ్ల లో మృతుడు చదువు గండయ్య కుమారుడు చదువు కిష్టయ్య ప్రజలకు పంపిణీ చేయడం ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఇదే భూమికి సంబంధించి గతంలోనూ రెవెన్యూ రికార్డులు, భూ యాజమాన్యం, రిజిస్ట్రేషన్లపై వివాదాలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో తాజాగా విడుదలైన ఈ కరపత్రం మరోసారి చర్చకు దారితీసింది. కరపత్రంలోని వివరాల ప్రకారం, చిలుకూరు గ్రామానికి చెందిన కీ॥శే॥ చదువు గండయ్య 2002లోనే మరణించినప్పటికీ, 2026 ఫిబ్రవరి 27న తహసీల్దార్ గౌతమ్ కుమార్ ఎదుట ప్రత్యక్షమై తన పేరిట ఉన్న 7 ఎకరాల 32 గుంటల భూమిలో 6 ఎకరాలను గొట్టిముక్కల శ్రీనివాసరాజు అనే వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేసినట్లు రికార్డులు నమోదయ్యాయని ఆరోపించారు. మరణించిన వ్యక్తి రిజిస్ట్రేషన్ ఎలా చేశాడని ప్రశ్నిస్తూ, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కరపత్రంలో వ్యంగ్యంగా, "మా తండ్రి తహసీల్దార్ గౌతమ్ కుమార్ కార్యాలయానికి వచ్చి వెళ్లిపోయాడని తెలిసింది. కనీసం ఇంటికి వచ్చి ఓ గ్లాసు మంచినీళ్లు తాగి వెళ్లి ఉంటే బాగుండేది. ఇప్పుడు మా తండ్రి మళ్లీ మొయినాబాద్ తహసీల్దార్ కార్యాలయానికి వస్తాడేమోనని ఇంటికి తీసుకెళ్లేందుకు కార్యాలయం గేటు ముందు కావలి కాస్తున్నాం" అని పేర్కొన్నారు. మరణించిన వ్యక్తి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి భూమి రిజిస్ట్రేషన్ చేయడం ఎలా సాధ్యమైందని ప్రశ్నిస్తూ, ఈ వ్యవహారంలో పూర్తి స్థాయి విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని కోరారు.

## జీవో నెంబర్ 99 పై మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్రమంత్రి వివేక్ కి వినతి పత్రం

### రోస్టర్ విధానంతో మాలలకు అన్యాయం జరుగుతుంది మాల మహానాడు నాయకులు వెన్నరాజు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 11 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కొరకు వచ్చిన రాష్ట్ర గనుల మరియు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని జాతీయ మాల మహానాడునాయకులు శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాల వర్గానికి రాష్ట్రంలో జీవో నెంబర్ 99 రోస్టర్ విధానం వల్ల మాలలకు విద్యా ఉపాధి అవకాశాలలో జరుగుతున్న ఇబ్బందులను తెలియజేస్తూ రోస్టర్ పాయింట్లలో 20 లోపు రెండు పాయింట్లను గ్రూప్ 3 లో ఉన్న మాల మరియు 26 అనుబంధం కులాలకు కల్పించాలని కొరకు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు రాష్ట్రప్రధాన కార్యదర్శి వెన్న రాజు, నియోజకవర్గ ఇంచార్జ్ ఆరె కిశోర్, మీడియా సెల్ ఇంచార్జ్ జాల శ్రీనివాస్, జై భీమ్ సైనిక్దళ్ మండల అధ్యక్షుడు దుంద్ర సుమన్, హుస్నాబాద్ మండల నాయకులు సుంకే రమేశ్, ద్యాగాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటర్ వివరాలు తప్పుల్లేకుండా నమోదు చేయాలి: సర్పంచ్ మడావి వెంకటేష్

## - సర్పంచ్ మడావి వెంకటేష్



గ్రామపంచాయతీలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఓటరు ఎన్యుమరేషన్ ప్రక్రియను స్థానిక సర్పంచ్ మడావి వెంకటేష్ శనివారం పరిశీలించారు. ఎన్యుమరేషన్ ఫారాల భర్తీ, సేకరించిన వివరాల ఆన్‌లైన్ డేటా ఎంట్రీ విధానాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఓటర్ వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని, సేకరించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు ఈ సర్వే కీలకమని పేర్కొన్నారు. గ్రామస్తులు సర్వేకు పూర్తిగా సహకరించి, అవసరమైన వివరాలను సిబ్బందికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు, ఎస్, ఐ , ఆర్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చౌడు తండాలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

అక్కన్నపేట జూలై 11 విజన్ ఆంధ్ర : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. అందులో భాగంగా ఈరోజు గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు కొబ్బరికాయ కొట్టి పనులను అధికారికంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీసీ రోడ్ల నిర్మాణం ఎంతో దోహదపడుతుంది. ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాల్లో అంతర్గత రహదారులను మెరుగుపరుస్తున్నాం. నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా ఈ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి కోరినారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి సిద్దిపేట జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు మోహన్ నాయక్ స్థానిక ఉపసర్పంచ్ గూగులోతు అర్జున్ నాయకు మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్ . సక్ర సంతోష్ .వార్డ్ మెంబర్ దత్తాత్రేయ. సంతోష్ తిరుపతి రాజు గ్రామ పెద్దలు లింగ నాయక్ బిక్య నాయక్ శంకర్ నాయక్ మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియ గడువులోగా పూర్తి చేయాలి: కలెక్టర్ దీపక్ తివారీ

**- ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్.**

**- ఈ నెల 20వ తేది లోపు పూర్తి చేయాలని సూచన**

కుల్కచర్ల, జూలై, 11 (విజన్ ఆంధ్ర): ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ నమోదు ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ సూచించారు. మండల కేంద్రమైన కుల్కచర్లలో పర్యటించి ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణలో భాగంగా జరుగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ నమోదు ప్రక్రియను ఈనెల 20వ తేదీ లోగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటి వరకు స్వీకరించిన అన్ని ఎన్యుమరేషన్ ఫారాలను తప్పనిసరిగా ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్ఓలకు సమర్పించని ఓటర్లు ఉంటే వెంటనే బీఎల్ఓలను సంప్రదించి వారికి ఫారాలను అందజేయాలని తెలిపారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో హాజరు నమోదు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. ఆగస్టు 15 వరకు ఏకరూప దుస్తులను విద్యార్థులకు అందించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ ఘణీ, ఎమ్మార్వో పురుషోత్తం, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, ఎంఈఓ హబీబ్ అహ్మద్, సర్పంచి అంజిలయ్య, ఉప సర్పంచి విజయ్ కుమార్, బీఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ అర్బన్ మండలంలో

# కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

### అగ్రహారం శ్రీ జోడు ఆంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ నేతలు



వేములవాడ ఆర్బన్ జూలై 11 (విజన్ ఆంధ్ర) వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో అగ్రహారం ఆంజనేయస్వామి దేవాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి, వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, కరీంనగర్, తెలంగాణతో పాటు దేశ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాలు కలగాలని, రాజకీయాల్లో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రార్థించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు పండ్లను పంపిణీ చేశారు.

అనంతరం నంది కమాన్ చౌరస్తాలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బండి సంజయ్ ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు జింక అనిల్, చంద్రగిరి ప్రశాంత్, గుండెకార్ల లక్ష్మణ్, ఎరుగోకుల రమేష్, చల్ల నరసయ్య, పేరంగాని మల్లేశం, కంసాని రాము, సంజీవరెడ్డి, పడగేల బాబు, నాంపల్లి తిరుపతి, రెడ్డవేని రాజు, పోచంపల్లి భాను, ఎడ్ల హరీష్, చర్ల దేవరాజ్, జింక శేఖర్, లింగంపల్లి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శివంపేటలో స్కూల్ లీడర్ ఎన్నికలు



చౌటకూర్ జూలై 11 (విజన్ ఆంధ్ర):- చౌటకూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శివంపేటలో శనివారం (జూలై 11, 2026) స్కూల్ లీడర్ ఎన్నికలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నికలపై అవగాహన పెంపొందించడం, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయడం, ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుతమైన ప్రవర్తనను అలవర్చడం లక్ష్యంగా ఈ ఎన్నికలను నిర్వహించారు.

ఈ సందర్భంగా రిటర్నింగ్ ఆఫీసర్‌గా శ్రీభాను, ప్రెసైడింగ్ ఆఫీసర్‌గా హారిక విధులు నిర్వహించారు. ఎన్నికల్లో బాలుర విభాగం నుంచి చాపల అర్జున్, బాలికల విభాగం నుంచి లక్ష్మీ ప్రణతి విజయం సాధించారు. ఎన్నికల ప్రక్రియలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు వీరేశం, శైలజ, సునీత బాయి, సునీత వేణి, నాగశ్రీ, మజీద్, రమేష్, సఫియా తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకాలను స్మరించుకున్న గూడెం రాములు యాదవ్



మర్పల్లి జూలై 11 (విజన్ ఆంధ్ర) శనివారం కీర్తిశేషులు గూడెం ఖండయ్య సంవత్సరీకం సందర్భంగా ఆయన కుమారుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడెం రాములు యాదవ్ తన స్వగృహంలో నిర్వహించిన కార్యక్రమంలో తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గూడెం రాములు యాదవ్ మాట్లాడుతూ, ఖండయ్య గారు జీవితాంతం నిజాయితీ, సేవాభావంతో జీవించి కుటుంబ సభ్యులకు, సమాజానికి ఆదర్శంగా నిలిచారని స్మరించుకున్నారు. ఆయన ఆశయాలు, విలువలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కీర్తిశేషులు గూడెం ఖండయ్య గారికి ఘనంగా నివాళులర్పించారు.

## ముధోల్ ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్య విభాగం, తాగునీటి కేంద్రం ప్రారంభం



ముధోల్ :జూలై 11:విజన్ ఆంధ్ర :ముధోల్ మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వ పాఠశాలలో శనివారం ప్రాథమిక పూర్వ విద్య విభాగంతో పాటు శుద్ధి చేసిన తాగునీటి కేంద్రాన్ని ప్రారంభించారు.

దివ్యాంగ శక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు పంచగుడి మహేష్ అందించిన సహకారంతో ఏర్పాటు చేసిన ఈ తాగునీటి కేంద్రాన్ని ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, గ్రామ పెద్దలు కలిసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణపతి, గ్రామ సర్పంచ్ ఆర్. గణేష్, మండల విద్యాధికారి, పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయుడు, నిర్మల్ జిల్లా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు జి. రాజేశ్వర్, ముధోల్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణంతో పాటు స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## ముగిసిన చేనేత సహకార సంఘం ఎన్నికల కోలాహలం...

### అధ్యక్షులుగా లోల శంకర్..

బోధన్, జూలై 11 (విజన్ ఆంధ్ర) : బోధన్ డివిజన్ చేనేత సహకార కార్మిక సంఘం ఎన్నికల కోలాహలం శుక్రవారంతో ముగిసింది. డైరెక్టర్ పదవుల కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్కంఠభరితంగా పోలింగ్ నిర్వహించగా, సభ్యులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గెలుపొందిన సభ్యలందరు శనివారం రోజున పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎన్నికల ఫలితాల్లో అధ్యక్షుడిగా లోల శంకర్, ఉపాధ్యక్షుడిగా మొత్కూర్ నారాయణ ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా పత్తి గంగారాం, మొత్కూర్ లక్ష్మణ్, శ్యామ్ సుందర్, మొత్కూర్ సాయిలు, తాటిపాముల విజయ్, మొత్కూర్ కళావతి, జోర్రిగల లక్ష్మి లు విజయం సాధించారు. విజేతలను పలువురు ప్రజాప్రతినిధులు, చేనేత కార్మికులు, సంఘ సభ్యులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నూతన పాలకవర్గం చేనేత కార్మికుల సంక్షేమం, సంఘ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

## సర్ ప్రక్రియ ను వేగవంతం చేయాలి...

### ఆర్డీఓ విజయకుమారి..

బోధన్, జులై11 (విజన్ ఆంధ్ర) : బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం (012) పరిధిలోని బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్‌లో గల పోలింగ్ స్టేషన్ 95, 99, 94, 96, అనీసా నగర్‌లోని పీఎస్ నంబర్లు 89, 90, తట్టికోట్‌లోని పీఎస్ నంబర్ 78, రెంజల్ బేస్‌లోని పీఎస్ నంబర్లు 69, 80, శర్బతి కెనాల్‌లోని పీఎస్ నంబర్లు 61, 62, ఎల్బీఎస్ నగర్‌లోని పీఎస్ నంబర్లు 64, 65, 66 లను ఆర్డీఓ విజయకుమారి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా డిజిటలైజేషన్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. కొన్ని ప్రాంతాలలో డిజిటలైజేషన్ వేగం తక్కువగా ఉండటానికి గల కారణాలను, ఎదురవుతున్న అడ్డంకులను బి.ఎల్.ఓ లతో చర్చించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతం చేయాలని వారికి సూచించారు. తహసీల్దార్ విఠల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీర్ నజీర్ అలీ తదితరులు ఉన్నారు.



# అక్కన్నపేట మండల కేంద్రంలో ఘనంగా బండి సంజయ్ కుమార్ గారి జన్మదిన వేడుకలు

అక్కన్నపేట జులై 11 విజన్ ఆంధ్ర : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారి జన్మదిన వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. అక్కన్నపేట మండల భారతీయ జనతా పార్టీ (దీజీపా) అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడి కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకోవడం జరిగింది. దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో, కేంద్ర మంత్రిగా బండి సంజయ్ కుమార్ గారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షింశిస్తు.

ఈ వేడుకల్లో బీజేపీ నాయకులు సిద్దిపేట జిల్లా ఎస్టి మోర్చ అధ్యక్షులు మోహన్ నాయక్ .అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు .జిల్లా కౌన్సిల్ మెంబర్ కర్ణ కంటి నరేష్ . మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్. బిజెపి నాయకులు గూగులోతు తిరుపతి నాయక్



జంగపల్లి శ్రీనివాస్. మాజీ సర్పంచ్లు మలోత్ రాజ్ నాయక్. బానోతు రవీందర్. ఉప సర్పంచ్ అర్జున్ నాయక్ మాజీ ఉపసర్పంచ్ వేముల ప్రసాద్. సంక్రే సంతోష్ .కొండ్ల సంజీవరెడ్డి. జన్నరపు కళ్యాణ్. లౌడియా రైనా నాయక్ .భూఖ్య తిరుపతి నాయక్. మాలోత్ సంతోష్ నాయక్ . కందుకూరి జగదీశ్వర్ చారి. రాజు. వేముల శ్రీనివాస్. మోత్కులపల్లి రాజు.మిట్టపల్లి కుమారస్వామి. బొంకురి రజినీకాంత్. అవుల కుమార్. మిట్టపల్లి సత్యనారాయణ, గుండ్ల అశోక్, వేమూగంటి తేజ, ముక్కెర అఖిల్, నేతుల అభిలాష్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ లోపు తొర్రూర్ పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్ పనులు పూర్తయ్యేనా ?

### ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి కల సాకార మయ్యేనా ?

### అధికారులు ,కాంట్రాక్టర్ లు పనులు చేస్తున్నారా ?

తొర్రూర్ జులై 11 (విజన్ ఆంధ్ర) పాలకుర్తి ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఎన్నికలలో భాగంగా తొర్రూర్ ఆడపడుచులకు బతుకమ్మ ఆడే పెద్ద చెరువు ను మినీ ట్యాంక్ బండగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చినారు. ఆమె ఇచ్చిన హామీ ప్రకారం తొర్రూర్ పెద్ద చెరువును మినీ ట్యాంక్ పండుగ చేస్తామని ప్రభుత్వంతో కొట్లాడి నిధులు కేటాయించి తన స్వహస్తాలతో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి చిరకాల వాంఛ అధికారులు కాంట్రాక్టర్ ఎందుకుపూర్తి,చేయలేకపోతున్నారు అనేది ఎవరికి అర్థం కావడం లేదు. నిధులు లేఖన అధికారుల అలసత్వ మా, కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా అనే ధోరణిలో ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి మంచి పేరు వస్తుందని జాప్యం చేస్తున్నారని ప్రజలు,అనుకుంటున్నారు.వర్షాకాలం ప్రారంభమైంది పండుగ ల కాలం వస్తుంది. తొర్రూర్ పెద్ద చెరువులో ఆడపడుచులు బతుకమ్మ ఆడుకొనుటకు సుదూర ప్రాంతాల నుండి వచ్చి తొమ్మిది రోజులపాటు



ఆడే బతుకమ్మ పండుగ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్ గా ఎప్పుడు అవతరిస్తుందో ఈసారి మహిళలు మినీ ట్యాంక్ బండ్ పై ఆడతారా లేదా ఇప్పుడు ఉన్న ప్లేస్ లోనే ఆడతారా, మరి పెద్ద చెరువు ఎప్పుడు మినీ ట్యాంక్ బండ్ గా అవతరిస్తుందో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఒకసారి ఈ విషయంపై రివ్యూ మీటింగ్ జరిపి మహిళా మణుల చిరకాల వాంఛను తెలుగింటి ఆడబిడ్డ పాలకుర్తి నియోజకవర్గం ప్రజా నేత యశస్వినీరెడ్డి, మహిళా మణుల సుందర స్వప్నాన్ని ఆవిష్కరించేలా చూడాలని తొర్రూర్ మున్సిపల్ మహిళా మణులు ఆడబిడ్డలు కోరు చున్నారు.

# చెరుకుపల్లి చంద్రారెడ్డికి ఘన నివాళి

-35వ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్‌లో స్మారక సభ

--బీజేపీ నేతలు, కార్యకర్తలు, గ్రామస్థుల నివాళులు

--ప్రజాసేవలో ఆయన చూపిన మార్గం ఆదర్శనీయం.. భరత్ సింహారెడ్డి

--సేవా స్ఫూర్తిని కొనసాగించాలని నాయకుల పిలుపు

--పెద్ద సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

జీడిమెట్ల, జూలై 11 (విజిల్ ఆంధ్ర ప్రతినిధి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలోని బీజేపీ కార్పొరేటర్ కార్యాలయంలో బీజేపీ సీనియర్ నాయకులు, దివంగత శ్రీ చెరుకుపల్లి చంద్రారెడ్డి గారి 35వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలతో కలిసి చంద్రారెడ్డి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ, చెరుకుపల్లి చంద్రారెడ్డి ప్రజాసేవ, సామాజిక నిబద్ధత, విలువలతో కూడిన రాజకీయాలకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన సేవలు సమాజానికి చిరస్మరణీయమని, యువత ఆయన ఆశయాలను



ఆదర్శంగా తీసుకుని ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు డా. ఎస్. మల్లారెడ్డి, నందనం దివాకర్, శంకర్ రెడ్డి, నటరాజ్ గౌడ్, బాలకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, బాలయ్య, సాయిబాబా, డివిజన్ అధ్యక్షులు రాజు, మణికంఠ, రాజేష్, శ్రీనివాస్ గౌడ్, సిద్ధిరామ్ రెడ్డి, యు.ఎన్.ఆర్. సురేష్ గౌడ్, సీనియర్ సిటిజన్లు పెద్ది మల్లేష్, మురళి, భాను చందర్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## రువ్వి సర్పంచ్ మల్లేష్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ పరామర్శ.

ముధోల్ :జూలై 11:విజన్ ఆంధ్ర : ముధోల్ మండలం రువ్వి గ్రామ సర్పంచ్ నక్క మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను శనివారం ముధోల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నారాయణరావు పటేల్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ముధోల్ మండలం రువ్వి గ్రామ సర్పంచ్ నక్క మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను శనివారం ముధోల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నారాయణరావు పటేల్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఆయన, ధైర్యంగా ఉండాలని సూచిస్తూ మనోధైర్యం కల్పించారు. నక్క మల్లేష్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గంగారెడ్డి, ఆష్ట సర్పంచ్ రావుల శ్రీనివాస్, గోపిడి ప్రేమ్‌నాథ్ రెడ్డి, రైతు నాయకుడు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చంద్రయ్య, మాజీ ఎంపీపీ తానూర్ చంద్రకాంత్, పల్లి నాగేష్, మాజీ ఎంపీటీసీ సాయిరెడ్డి, లక్ష్మీనారాయణ, సర్దార్ వినోద్‌కుమార్, భోజేందర్ రెడ్డి, భుజంగరావు, జమీల్ భాయ్, ఎస్.కే. నాజిమ్ తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్‌బోర్ ప్రారంభించిన శాసనసభ్యులు.



**గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.**

**పేర్కొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

అశ్వాపురం. జూలై 11. విజన్ ఆంధ్ర : వివరాలలోకి వెళ్తే గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, రామచంద్రాపురం గ్రామ పంచాయితీలో నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాండ్‌బోర్‌ను ఆయన ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ " ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండే విధంగా, ప్రభుత్వం అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తోందని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ, గ్రామీణ ప్రాంతాలలో, తాగునీటి సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యాలరావు, తహసిల్దార్ సూర్య ప్రకాష్ , వివిధ సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు, జిల్లా ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ సర్వేలో ఎంపీ వంశీకృష్ణ.. ఓటర్లకు అవగాహన

బెల్లంపల్లి, జూలై 11 విజన్ ఆంధ్ర: తాండూర్ మండలంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్వేలో శనివారంపెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల వివరాలు సేకరిస్తూ స్వయంగా ఫారమ్‌లు నింపి ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైందని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం ఒక్క అర్హుడి పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా, ప్రతి పౌరుడి ఓటు హక్కు పరిరక్షించడం మనందరి బాధ్యత" అని అన్నారు.

అనంతరం తాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. అలాగే ఎస్ ఐ ఆర్ ప్రక్రియ



పారదర్శకంగా, న్యాయబద్ధంగా నిర్వహించాలని అధికారులను కోరారు. డిసిసి జిల్లా అధ్యక్షులు పి రఘునాథ్,బండి సదానందం, మండల అధ్యక్షులు ఎండి ఈసా మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన జోనల్ ఆఫీసర్ అపర్ణ

కల్లూరు,జులై 11(విజన్ ఆంధ్ర ) : పట్టణం లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జోనల్ ఆఫీసర్ అపర్ణ ఆకస్మికతనికి చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమల్లో ఉన్నాయో లేదో అని ప్రభుత్వం ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టిన భాగంగా జడ్ వో పాఠశాలలోని పరిసరాలు, పరిశుభ్రత, డైట్ మెనూ అలాగే అక్కడ స్థానికంగా ఉన్న సమస్యలు పై ఆరా తీసి పిల్లల చదువులపై అవగాహన కొరకు స్వతహాగా పిల్లలతో ముచ్చటించారు.

అనంతరం పేరెంట్స్ కమిటీ మీటింగ్ లో పాల్గొన్న జడ్ వో మాట్లాడుతూ, తల్లిదండ్రులకు పిల్లల పై ఉపాధ్యాయులతో మీ బాధ్యత కూడా ఉండాలని, పిల్లలును ఎక్కువ ఆప్ సెంటిస్ కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని ప్రభుత్వం పిల్లలకు ఫ్యూచర్ ప్లానింగ్ కోసం మైండ్ స్పార్క్ అనే మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు పిల్లలను అందులో భాగస్వామి చేసి అవగాహన కల్పిస్తున్నామని తెలియచేసి,పిల్లలకు విద్యతోపాటుగా బుద్ధులు మనమే ఓర్పుగా నేర్పుగా చెప్పుకోవాలని, తగు సూచనలు సలహాలు తెలియజేశారు. అధ్యాపక బృందం, పేరెంట్స్ తెలిపిన సమస్యలు కోతుల బెడద కోసం సోలార్ పెన్సింగ్ ఏర్పాటు, పిల్లలకి నిత్య అవసరమైన వాష్రూమ్స్ సౌలభ్యతను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం స్టాఫ్ మొత్తానికి మీటింగ్ కండక్ట్ చేయడం జరిగింది. మీటింగ్ లో పిల్లల యొక్క విద్యను గురించి వారి భవిష్యత్ గురించి మాట్లాడి 10వ,ఇంటర్మీడియట్ 100% రిజల్ట్ రావాలని, పిల్లల్ని ఎంకరేజ్ చేస్తూ ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ కొత్త టెక్నాలజీని ఉపయోగించుకుని పాఠాలు బోధించాలి అని, బోధన సిబ్బంది అంతా కలిసికట్టుగా ఉండి విద్యార్థినిల చదువు వాళ్ళ నడవడికను గమనించాలి. ఈ వర్షాకాల సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని కూడా తెలిపారు. పాఠశాల సందర్శన అనంతరం ఇక్కడ వాతావరణం బోధన అలాగే మెనూ డైట్ ఏర్పాట్లు బాగున్నాయి అని సంతృప్తి వ్యక్తం చేశారు ప్రిన్సిపల్ కనకదుర్గను సిబ్బందిని అభినందించారు.

# ఎస్ఐఆర్' ప్రక్రియ వేగవంతం చేయాలి

**పారదర్శకంగా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహణకు సీఈవో సుదర్శన్ రెడ్డి ఆదేశం**

**బీఎల్‌వోలు ఇంటింటికీ చేరి ఫారాల పంపిణీ, స్వీకరణ చేపట్టాలి**

**అందిన దరఖాస్తులను వెంటనే డిజిటలైజ్ చేయాలని సూచన**

**హెల్ప్‌డెస్క్‌ల పనితీరుపై సమీక్ష.. ఓటర్లతో నేరుగా ముచ్చటించిన సీఈవో**

కుత్బుల్లాపూర్, జూలై 11 (విజన్ ఆంధ్ర); ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, డిజిటలైజేషన్‌ను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. శనివారం కూకట్పల్లి నియోజకవర్గంలోని బాలాజీ నగర్ వార్డు కార్యాలయంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి సీఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఫారాలను పంపిణీ చేస్తున్నారా, ఓటర్లు నింపిన ఫారాలను తిరిగి స్వీకరిస్తున్నారా అనే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ పనితీరును పరిశీలించిన ఆయన, ఫారాల పరిశీలన, నమోదు, డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం ఉండరాదని అధికారులను ఆదేశించారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను అదే రోజు డిజిటలైజ్ చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. అనంతరం సమీప అపార్ట్‌మెంట్లలో కొనసాగుతున్న ఫారాల పంపిణీ, అప్‌లోడింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఓటర్లకు ఫారాల పూరణపై పూర్తి అవగాహన కల్పించి అవసరమైన సహాయం అందించాలని బీఎల్‌వోలకు సూచించారు.



ఇంట్లో లేని ఓటర్లను ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలు సేకరించి ఫారాలు అందజేయాలని, అందుబాటులో లేని వారి వివరాలను వెంటనే సూపర్వైజర్ల దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించారు.

2002 తర్వాత ఓటరు జాబితాలో నమోదు కాని వారి దరఖాస్తుల పూరణ విధానంపై అధికారులకు సీఈవో స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. అనంతరం కేపీహెచ్‌బీ 6వ ఫేజ్‌లోని అపార్ట్‌మెంట్‌లను సందర్శించి ఓటర్లతో నేరుగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఇండో ఫార్చ్యూన్ గ్రేటర్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను కూడా పరిశీలించి అక్కడి ఓటర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

ఈ పర్యటనలో కూకట్పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, ఎమ్మార్వో అశోక్, డిప్యూటీ కలెక్టర్ ఆంజనేయులు, సూపర్వైజర్లు, బీఎల్‌వోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఓటరు ఎస్ ఐ ఆర్ ప్రక్రియను స్వాధీనం చేసుకోవాలి

## -33 వ వార్డు కౌన్సిలర్ డి శ్రీకాంత్ రెడ్డి

## -ఎస్ ఐ ఆర్ ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న నేతలు




తాండూరు, జులై 10 (విజన్ ఆంధ్ర): అర్హులైన ప్రతి ఓటరు ఎస్ ఐ ఆర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని 33 వ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి వార్డు ప్రజలకు సూచించారు. తాండూరు మున్సిపల్ పరిధి 33వ వార్డు వడ్డెర గల్లి,హేరూర్ వార్డులో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ లొ ఓటర్ల సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. శనివారం వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ లింగదల్లి రవికుమార్, స్థానిక నాయకులు ప్రలహద్ కులకర్ణి వార్డులోని ఓటర్లకు సంబంధించిన ఎన్యుమరేషన్ ఫారాలను నింపి వార్డు ప్రజలకు సహకారం అందించారు.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వార్డులోని ఓటర్లకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పించి అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కాపాడుకోవాలని సూచించినట్లు తెలిపారు. ప్రతి ఓటరు బీఎల్ఓల ద్వారా అందుకున్న ఎన్యుమరేషన్ ఫారాలలో తప్పులు లేకుండా వివరాలను నమోదు చేసుకోవాలని అన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే హనుమాన్ దేవాలయం సమీపంలో కన్య పాట స్కూల్ శిబిరం వద్దకు వచ్చి ఏదైనా సందేహాలు ఉంటె నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ సూపర్వైజర్ ధనలక్ష్మి, బీఎల్ఓలు, రాజేశ్వరి, శ్రవణ్ కుమార్, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై మహేందర్‌కు కాంగ్రెస్ నాయకుల ఘన సన్మానం




మల్లూర్, జులై 11 విజన్ ఆంధ్ర : కొయ్యూరు నూతన ఎస్ఐ మహేందర్ యాదవ్ ను మల్లూర్ రావు మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డి నే టర్ మరియు నాచారం గ్రామ 1వ వార్డు సభ్యులు దొగ్గేల సంపత్, నాచారం గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులు కస్తూరి అశోక్ శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై కి శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బొడ్రాయి ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

సబ్ హెడ్‌లైన్

**ఆధ్యాత్మికత, సంప్రదాయాలే భారతీయ సంస్కృతికి మూలస్తంభాలని వ్యాఖ్య**

కుత్బుల్లాపూర్, జులై 11 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132వ జీడిమెట్ల డివిజన్ అంగడిపేటలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బొడ్రాయి గ్రామానికి ఆధ్యాత్మిక రక్షణ కల్పించే పవిత్ర ప్రతీక అని, గ్రామ ఐక్యత, శాంతి, సౌభాగ్యాలకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. పూర్వీకుల నుంచి వచ్చిన సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గ్రామాల్లో నిర్వహించే ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో సోదరభావం, ఐక్యతను పెంపొందించి



సామాజిక సామరస్యానికి దోహదపడతాయని తెలిపారు. గ్రామ ప్రజలంతా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని, అమ్మవారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు సర్ ప్రక్రియ కు సహకరించాలి...

## ఆర్డీఓ విజయకుమారి..

బోధన్, జులై 11(విజన్ ఆంధ్ర) : రేషన్ డీలర్లు సర్ ప్రక్రియ కు సహకరించాలని ఆర్డీఓ విజయకుమారి కోరారు. శనివారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో రేషన్ డీలర్లతో ఆర్డీఓ విజయకుమారి సమావేశం నిర్వహించారు. పట్టణంలోని రేషన్ డీలర్లు సర్-2026లో భాగంగా సర్ ఫార్మ్ లను భర్తీ చేసి డిజిటలైజేషన్ కు బిఎల్ఓ లకు సహకరించాలని సూచించారు. ఇట్టి ప్రక్రియలో రేషన్ డీలర్ల సహకారం కీలకమన్నారు. తహసీల్దార్ విఠల్, సిబ్బంది ఉన్నారు.

# రేషన్ డీలర్ల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు...



బోధన్, జులై 11(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని రేషన్ డీలర్ షాపుల వద్ద సర్ కు సంబంధించి హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ విఠల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను నింపుటకు ఇట్టి హెల్ప్ డెస్క్ లను సద్వినియోగం చేసుకొని మీ సంబంధిత బిఎల్ఓ లకు అందజేయాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాలు నింపి బిఎల్ఓ లకు ఇవ్వనట్లయితే ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోవల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# ఐబీ చౌరస్తా సమీపంలో మరుగుదొడ్లు నిర్మించాలి

## - స్వధర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుడెల్లి అశోక్



ఉట్నూర్, జులై 11, (విజన్ ఆంధ్ర) : ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐబీ చౌరస్తా సమీపంలో మరుగుదొడ్లు నిర్మించాలని స్వధర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుడెల్లి అశోక్ కోరారు. ఈ మేరకు ఆయన ఐటీడీఏ పీవో మంద మకరందం కు వినతి పత్రం అందజేశారు. ఐబీ చౌరస్తాలో ఆర్టీసీ బస్ స్టాప్ ఉండటంతో పాటు సమీపంలో విద్య సంస్థలు, దుకాణాలు హోటల్స్ ఉండటం వల్ల మహిళలు యువతులు విద్యార్థినులు మల మూత్ర విసర్జన కోసం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా వెంటనే మరుగు దొడ్లు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అశోక్ పీవోకు విజ్ఞప్తి చేసారు. పీవో మకరందు సానుకూలంగా స్పందించారు.

# ఆరోగ్యవంతమైన కుటుంబమే అభివృద్ధి చెందిన సమాజానికి బాట

- ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్‌వో డా. కె. ఆనంద్ పిలుపు
- జిల్లా వ్యాప్తంగా వారంరోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు
- ఉత్తమ సేవలందించిన ఆరోగ్య సిబ్బందికి సత్కారం.. దంపతులకు నగదు ప్రోత్సాహకం
- ఆరోగ్యవంతమైన కుటుంబాల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

కుత్బుల్లాపూర్, జులై 11 (విజన్ ఆంధ్ర): పెరుగుతున్న జనాభాను సమర్థవంతంగా నియంత్రిస్తూ ఆరోగ్యవంతమైన కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే సమాజం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ఆనంద్ అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం--2026 సందర్భంగా శనివారం అంతాయిపల్లిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉన్న జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆరోగ్యకరమైన తల్లి--శిశు సంక్షేమానికి గర్భధారణల మధ్య సరైన వ్యవధి అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణను బాధ్యతగా స్వీకరించడం ద్వారా కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, ఆర్థిక స్థిరత్వం, పిల్లలకు మెరుగైన విద్య, సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు. ఈ ఏడాది ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జులై 11 నుంచి జులై 18 వరకు "ఆరోగ్యకరమైన మాతా--శిశు సంక్షేమం కోసం గర్భధారణల మధ్య సరైన వ్యవధి -- అనాలోచిత గర్భధారణల నివారణ" అనే నినాదంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిల్లల మధ్య సరైన అంతరం పాటించడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జనాభా పెరుగుదలతో ఆహారం, తాగునీరు, ఆరోగ్య సేవలు, విద్య, ఉపాధి వంటి మౌలిక వనరులపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోందని పేర్కొన్న డీఎంహెచ్‌వో, కుటుంబ నియంత్రణ పద్ధతులు, గర్భనిరోధక సాధనాల వినియోగం, మాతా--శిశు సంక్షేమ సేవలపై ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా కుటుంబ సంక్షేమ అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య ర్యాలీలు, ఆరోగ్య విద్యా సదస్సులు, కుటుంబ నియంత్రణ సేవల ప్రోత్సాహ కార్యక్రమాలు, అర్హులైన దంపతుల సన్మాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యశాఖలో విశిష్ట



సేవలందించిన పలువురు ఉద్యోగులకు మెరిట్ సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేసి సత్కరించారు. అలాగే ఒక్క ఆడపిల్లతో కుటుంబ నియంత్రణను స్వీకరించిన దంపతులకు ప్రభుత్వం అందిస్తున్న రూ.1,000 నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి, కీసర డివిజన్ ఉప జిల్లా వైద్యాధికారులు డా. లావణ్య, డా. గీత, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డా. శ్రీదేవి, డా. నాగరాజు, డా. పవన్ రెడ్డి, డా. కౌశిక్, డెమో వసంత రెడ్డి, ఉషారాణి, విజయ్ కుమార్, జిల్లాలోని పీహెచ్‌సీలు, యూపీ హెచ్‌సీల వైద్యాధి కారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. "చిన్న కుటుంబం.. ఆరోగ్యకర జీవనం.. సమాజ అభివృద్ధికి బలమైన పునాది" అనే సందేశంతో జిల్లా వైద్యశాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు ప్రజల్లో కుటుంబ సంక్షేమంపై మరింత చైతన్యాన్ని తీసుకురానున్నాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## యోగతో మానసిక ప్రశాంతత లభిస్తుంది

బోథ్, జూలై 11. (విజన్ ఆంధ్ర) యోగతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రముఖ యోగ శిక్షకురాలు మునిగేలా యోగిత అన్నారు. ఆరోగ్య పాఠశాల మూడవ విడత కార్యక్రమములో భాగంగా బోథ్ మండలములోని కనుగుట్ట గ్రామంలో జిల్లాపరిషత్ పాఠశాలలో యోగ ప్రాముఖ్యత, యోగ చేయడం వల్ల కలిగే లాభాలను యోగ శిక్షకురాలు మునిగెల యోగిత శనివారం విద్యార్థులకి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ , యోగ అనేది ప్రస్తుతం చాలా అవసరమని ముఖ్యంగా విద్యార్థులు టెలివిజన్, మొబైల్ ఫోన్ ల తో ఎక్కువ సమయం గడుపుతున్నారని ఇలాంటి వారు యోగ చేయడం వల్ల వాటికి దూరంగా ఉండి ఆత్మవిశ్వాన్ని పెంచడానికి యోగ దోహద పడుతుందని అన్నారు. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని అన్నారు. ఆరోగ్య పాఠశాల మూడవ విడతలో భాగంగా కొత్తగా కాగ్నటిక్ ముద్రలను చేర్చారని ముద్రల ద్వారా ఏకాగ్రత ,జ్ఞాపక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగయ్య, ఉపాధ్యాయులు మహేందర్, రాజేశ్వర్, రమణ, సుభాష్, ప్రహ్లాద్,అనిల్,అంకిత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పరిరక్షణకు గణన పత్రాలు తప్పనిసరిగా సమర్పించాలి

### - కౌన్సిలర్ దావల్గారి గోపాల్ రెడ్డి



చేవెళ్ల, జూలై 11 (విజన్ ఆంధ్ర): ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ప్రతి అర్హ ఓటరు గణన పత్రాలను గడువు తేదీలోగా తప్పనిసరిగా సమర్పించాలని 8వ వార్డు కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఓటు హక్కు ప్రతి పౌరుడి విలువైన రాజ్యాంగబద్ధ హక్కు అని అన్నారు. నిర్లక్ష్యం కారణంగా ఓటరు జాబితా నుంచి పేరు తొలగిపోయే పరిస్థితి రాకుండా ప్రతి ఒక్కరూ నమోదు ప్రక్రియను సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. కుటుంబంలోని అర్హులందరి వివరాలను సక్రమంగా నమోదు చేయించాలని కోరారు. అవసరమైన వారు సంబంధిత సిబ్బంది సహకారంతో ప్రక్రియను పూర్తిచేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిత్తరి సత్తి (రవికుమార్)తో పాటు పలువురు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ హెల్ప్ డెస్క్ కేంద్రాలను పరిశీలించినహుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ టీ.మల్లికార్జున్ గౌడ్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 11: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని పలు వార్డులలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున హుస్నాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసినటువంటి హెల్ప్ డెస్క్ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో పరువు వార్డులలో ఉన్న హెల్ప్ డెస్క్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్యుమరేషన్ పత్రాలలో ప్రజలు పలు సందేహాలు అడగగా మున్సిపల్ కమిషనర్ వాటికి సమాదానాలు చెబుతూ వివరించారు.సూపర్వైజర్లు, వార్డు ఆఫీసర్లు,బిఎల్వో లు సక్రమంగా విధులకు నిర్లక్ష్యం చేయకుండా హాజరుకావాలని నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తిసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు నింపడంలోఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది బిఎల్వోలు ఉన్నారు.



## రైతు భరోసా పేరుతో ఓటీపీ అడిగితే చెప్పొద్దు : ఏఎస్ఐ లక్ష్మణ్



మర్పల్లి జులై 11 (విజన్ ఆంధ్ర): రైతు భరోసా నిధులు జమయ్యాయంటూ ఫోన్ చేసి ఓటీపీ చెప్పాలని కోరే అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దని మర్పల్లి ఏఎస్ఐ లక్ష్మణ్ ప్రజలకు సూచించారు. మర్పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సైబర్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రైతు భరోసా, ప్రభుత్వ పథకాల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

బ్యాంకు ఖాతాలకు సంబంధించిన ఓటీపీలు, పాస్‌వర్డులు, ఏటీఎం వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పకూడదని తెలిపారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్ లేదా సందేశాలు వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అనంతరం రహదారి భద్రతపై మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 98 శాతం పూర్తయిన గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ కి పట్టింపు లేదు

**ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన ప్రాజెక్టును పూర్తిచేయలేదు**

**బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లికార్జున రెడ్డి**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 11: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలకు వస్తుంది కానీ 98 శాతం పూర్తి అయిన గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తి చేసి హుస్నాబాద్ ప్రాంత రైతశీగానికి సాగు నీరు అందించలేక పోతుందని హుస్నాబాద్ నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకులు అయిలేని మల్లికార్జున్రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని ప్రజలకు మాయ మాటలు చెప్పి ఓట్లు వేయిశీచుకొని అధికారంలోకి వచ్చినారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టు పనులు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాజెక్టు పూర్తి చేయడం కోసం శ్రద్ధ పెట్టకుండా కేవలం మాటలతోనే కాలం గడుపుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన ప్రతి అధికార సమావేశాలలో గౌరవెల్లి ప్రాజెక్టు గురించి మాట్లాడుతారు కానీ పనులు పూర్తి చేయించలేని పరిస్థితి ఉందన్నారు. మీటింగ్ లలో ప్రాజెక్టు పనుల కోసం ఇన్ని కోట్ల వచ్చినావి అన్ని కోట్లు వచ్చినాయని మాట్లాడుతారు ప్రభుత్వనికి ఇక మిగిలింది రెండు సంవత్సరాలు మాత్రమే ఎప్పుడు కాలువల కోసం భూ సేకరణ పూర్తి చేస్తారు సాగు నీరు ఎప్పుడు ఇస్తారు అని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో సతీష్ కుమార్ ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు దాదాపు నాలుగు వందల మంది భూ నిర్వహసితులను ఒప్పించి దాదాపు 98శాతం ప్రాజెక్టు పనులు పూర్తి చేయిశీచినారని, కనీసం ఇప్పటికైన పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు పనులు పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించి హుస్నాబాద్ ప్రాంత రైతులను ఆదుకోవాలని మంత్రిని కోరారు.

## పాఠశాల ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దిన రాళ్లపురం గ్రామస్తులు స్ఫూర్తిదాయకం

చర్ల, జులై 11 (విజన్ ఆంధ్ర) : ఏజెన్సీ పల్లె వాసులలో ఆదర్శ ప్రాయమైన మార్పులు వస్తున్నాయి, మనం నివసించే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే సంకల్పంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలంలోని రాళ్లపురం గ్రామస్తులు ఆదర్శంగా నిలిచారు, పల్లెల్లో పరిశుభ్రతను పెంపొందించడం, పాఠశాల ప్రాంగణాన్ని ఆహ్లాదకరంగా మార్చడమే లక్ష్యంగా వారు చేపట్టిన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంటోంది

గత గురువారం రాళ్లపురం గ్రామాన్ని సందర్శించిన డిప్యూటీ కలెక్టర్ మురళి పాఠశాల ఆవరణను పరిశీలించారు, మన ప్రాంతాన్ని పరిశుభ్రంగా అన్న మాటను ఆదర్శంగా తీసుకొని శనివారం గ్రామస్తులు ఎటువంటి చెత్తాచెదారం లేకుండా, అత్యంత సుందరంగా, పచ్చదనంతో కళకళలాడుతున్న పాఠశాల పరిసరాలను చూసి గ్రామస్తుల కృషిని ఆయన అభినందించారు, మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లోని గ్రామస్తులు తమ ప్రాంత అభివృద్ధి కోసం ఇంతటి ఐక్యతను ప్రదర్శించడం అభినందనీయమని కొనియాడారు

ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ మురళి మాట్లాడుతూ మనం నివసించే ప్రాంతాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చుకుంటే, అది సమాజాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది, గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి సానుకూల మార్పులు రావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నారు అని పేర్కొన్నారు గ్రామస్తులు ప్రదర్శించిన ఈ ఐక్యత, బాధ్యతాయుతమైన ప్రవర్తన ఇతర గ్రామాలకు కూడా స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. పాఠశాల ప్రాంగణాన్ని విద్యార్థులకు చక్కని వాతావరణం కల్పించేలా తయారు చేయడంలో గ్రామస్తుల కృషిని పలువురు ప్రశంసిస్తున్నారు

## బుల్లెట్ రైలు రూట్ ను మార్చండి కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కి శంకర్‌పల్లి మండల బిజెపి నాయకుల వినతి

శంకర్‌పల్లి; జులై 11 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్ నుండి ముంబై వరకు వెళ్లే బుల్లెట్ రైలు రూట్ ను మార్చండని శనివారం కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కి శంకర్‌పల్లి మండల బిజెపి నాయకులు చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కొండకల్ గ్రామ శివారులోని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఆవరణలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి భయానంద్ మాట్లాడుతూ గోపులారం, జన్వాడ, మీర్జాగూడ గ్రామాలలోని ఇండ్ల మధ్య నుండి కాకుండా వ్యవసాయ భూములలో నుండి రూటును మార్చాలని కేంద్ర మంత్రిని కోరినట్టు చెప్పారు. ప్రజలు నివసించే నివాసాలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలియజేశారు. రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రామ్ చంద్రరావు, తహసిల్దార్ సురేందర్, మాజీ ఎంపీపీ నరసింహ, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం, 11 జూలై 2026 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని వరదరాజపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి శనివారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన బ్రాహ్మణదా రెడ్డి, చీల చందు, అంతని ప్రభాకర్ లకి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను, స్థానిక సర్పంచ్ మాడమైన కిష్టయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిరుపేదల బాగోగుల గురించి, వారి సంక్షేమం గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని, దీనిని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, ములుగు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ తాండ కనకయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల నర్సింలు, సర్పంచ్ లు మడమైన కిష్టయ్య, పత్తి నర్సింలు, భాస్కర్, ర్యాకం యాదగిరి, నాగిరెడ్డి, ఉప సర్పంచ్ లు అన్వర్, సరిత కిషన్, విజయ రమేష్, మహేష్, మర్కూక్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సుగుణాకర్ రెడ్డి, భిక్షపతి, రాములు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి బాలకృష్ణ, శ్రీశైలం, పాలక వర్గ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా ఎలకంటి సురేష్ నియామకం

**- పార్టీ అగ్ర నాయకత్వానికి కృతజ్ఞతలు**
**- సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఎలకంటి సురేష్**

గజ్వేల్ నియోజకవర్గం, 11 జూలై 2026 (విజన్ ఆంధ్ర): భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా తనను నియమించినందుకు గాను పార్టీ సీనియర్ నాయకులు ఎలకంటి సురేష్ తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుకి, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుకి, బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్‌కి, మరియు బీజేపీ రాష్ట్ర నాయకులు పూదరి నందన్ గౌడ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తన నియామకానికి సహకరించిన పార్టీ సీనియర్ నాయకులకు, ప్రజాప్రతినిధులకు మరియు ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు ప్రకటించారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఎలకంటి సురేష్ మాట్లాడుతూ పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని జీవితాంతం నిలబెట్టుకుంటాను. బీజేపీ సిద్ధాంతాలకు అంకితభావంతో పనిచేస్తూ, సిద్దిపేట జిల్లాలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. నిరంతరం ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి ముందుంటా నన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. ప్రజల్లో పార్టీపై ఉన్న విశ్వాసాన్ని మరింత పెంచేందుకు శక్త్యానుసారం శ్రమిస్తానన్నారు. తన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, తనకు శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులందరికీ ఈ సందర్భంగా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.



# గజ్వేల్‌లో సేవా కార్యక్రమాలతో ఎన్.సి. సంతోష్ జన్మదిన వేడుకలు

**- మొక్కలు నాటి, ప్రభుత్వ పాఠశాలకు ఎల్ఈడీ టీవీ బహుకరణ**
**- కోర్టులో కూలింగ్ వాటర్ డిస్పెన్సర్ ఏర్పాటు**
**- గజ్వేల్ పట్టణంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు**



గజ్వేల్, 11 జూలై 2026 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో బిఆర్ఎస్ నాయకులు, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.సి. సంతోష్ జన్మదిన వేడుకలు శనివారం సేవా భావం, భక్తి భావంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ వ్యాప్తంగా పలు సామాజిక, సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా ద్వారకా వెంచర్‌లో మొక్కలు నాటి, నేమింగ్ బోర్డులను ప్రారంభించారు. అంగడిపేట్ ఆంజనేయస్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల డిజిటల్ విద్యా భవిష్యత్తు కోసం ఒక ఎల్ఈడీ టీవీని బహుకరించి, చిన్నారులకు బిస్కెట్లను అందజేశారు. స్థానిక గజ్వేల్ కోర్టు ప్రాంగణంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి కూలింగ్ వాటర్ డిస్పెన్సర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పద్మ బాయి నర్సింగరావు, నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, అయ్యప్ప దేవాలయం ప్రధాన కార్యదర్శి అయిత సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్.సి. సంతోష్ జన్మదినాన్ని ఆడంబరాలకు పోకుండా, సమాజానికి ఉపయోగపడే వినూత్న రీతిలో నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. తాత రాజయ్య రాజకీయ స్ఫూర్తితో, తండ్రి ఎన్.సి. రాజమౌళి అడుగుజాడల్లో నడుస్తూ సంతోష్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకుంటూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవి క్లబ్ సభ్యులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నాయకులు, కబడ్డీ అసోసియేషన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన చేనేత సహకార సంఘం ఎన్నికలు

పరకాల విజన్ ఆంధ్ర జులై 11 పరకాల పట్టణంలోని శ్రీనివాస టెర్రీ కాటన్ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి మరియు విక్రయ సంఘం ఎన్నికలు సంఘ కార్యాలయంలో నిర్వహించారు. ఎన్నికల అధికారి ఎండి జమాలుద్దీన్ ఆధ్వర్యంలో 9 మంది డైరెక్టర్లకు ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో గెలుపొందిన డైరెక్టర్లు శనివారం రోజున కమిటీని ఏర్పాటు చేశారు. సంఘం అధ్యక్షుడిగా మంత్రి రాజేందర్, ఉపాధ్యక్షుడిగా దార్నా వేణుగోపాల్, కార్యదర్శిగా పోరశెట్ల రాజేందర్, పేగడ సంపత్, కార్యవర్గ సభ్యులుగా తౌట భాగ్యమ్మ, వంగర సుమలత, దాసరి రమేష్, దుంపేటి సాంబయ్య, వావిలాల రవీందర్, లను ఎన్నుకున్నారు.

# జూలై క్యాలెండర్ వచ్చిన - కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ రాలేదు



**- బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్**

బోథ్, జూలై 11. (విజన్ ఆంధ్ర): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువతకు భారీ హామీలు ఇచ్చి ప్రతీ సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా నాయకులు మజర్ అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువతకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, శాఖల వారీగా ఖాళీలను గుర్తించి నిర్ణీత కాలవ్యవధిలో ఉద్యోగ నియామకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చిందని అలాగే ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తామని ప్రకటించి నేడు అధికారంలోకి వచ్చాక యువకులను నమ్మించి గొంతు కోసిందన్నారు. యువత ఓట్లను ఆకర్షించడానికి కాంగ్రెస్ అగ్ర నేతలు సైతం వచ్చి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి క్యాబినేట్ లోనే 2,00,000 ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, స్పెషల్ డిపార్మెంట్ నియామకాల ద్వారా ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టి ప్రచారం చేశారని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగం రావాలంటే కేసీఆర్ ఉద్యోగం పోవాలని కేవలం యువతను పక్కదోవ పట్టించి వారి ఓట్లు దండుకున్నారని మండిపడ్డారు. 2023 డిసెంబర్ లో అధికారం చేపట్టిన నుండి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నోటిఫికేషన్ ఇచ్చింది కేవలం 1019 ఉద్యోగాలకు మాత్రమే అని అధికారిక టీజీపీఎస్సి వెబ్సైట్ లో చూయిస్తుందన్నారు. మొదటి క్యాబినేట్ లోనే 2 లక్షల ఉద్యోగాలు అన్న నేతల నెత్తిలో యువత మాయం అయిందా అని ప్రశ్నించారు..? మరి రెండున్నర ఏండ్లలో దాదాపు 20-25 కేబినెట్ సమావేశాలు జరిగాయి మరి ఇన్ని సమావేశాల్లో నిరుద్యోగ యువత గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు చూపిన స్పష్టమైన జాబ్ క్యాలెండర్ తరహాలో ప్రతి శాఖకు సంబంధించిన నోటిఫికేషన్ల పూర్తి వార్షిక షెడ్యూల్‌ను ప్రభుత్వం అమలు చేయలేదని మజర్ విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం 16,978 ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేశారని అసెంబ్లీ నివేదికలో చూపారని, కానీ ముఖ్యమంత్రి, మంత్రులు రాజకీయ ప్రసంగాల్లో 60,000 - 70,000 ఉద్యోగాలు ఇచ్చామని డబ్బాలు కొడుతున్నారని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లకు నియామక పత్రాలు ఇవ్వడం కాదని, 70,000 నోటిఫికేషన్ లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో కాపీలతో పాటు వాస్తవంగా రాష్ట్రంలోని ప్రతి శాఖలో ఎన్ని ఖాళీలు ఉన్నాయి? ఇప్పటివరకు ఎన్ని కొత్త నోటిఫికేషన్లు జారీ అయ్యాయి? ఎన్ని పోస్టులు భర్తీ అయ్యాయి? ఇంకా ఎన్ని ఖాళీలు మిగిలి ఉన్నాయి? అనే వివరాలను ప్రభుత్వం ప్రజలకు వెల్లడించాలని మజర్ కోరారు. నిరుద్యోగ యువతతో చేసిన హామీలను వెంటనే అమలు చేసి, స్పష్టమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, మిగిలిన ఖాళీల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలు కేవలం ఓట్లు పొందడానికి మాత్రమే కాకుండా, అమలు చేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదేనని మజర్ అన్నారు.

### ఆరుగురు హత్యల కేసు నిందితుడి ఆచూకీ తెలిపితే

## రూ.2 లక్షల బహుమతి



చేవెళ్ల, జులై 11 (విజన్ ఆంధ్ర): షాబాద్ మండలంలో ఆరుగురు హత్యలకు సంబంధించి పరారీలో ఉన్న నిందితుడు పి. రాజ్‌కుమార్ ఆచూకీ తెలిపి అతని అరెస్టుకు దోహదపడే విశ్వసనీయ సమాచారం అందించిన వారికి రూ.2 లక్షల నగదు బహుమతి అందజేస్తామని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తెలిపారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ... నిందితుడి ఆచూకీకి సంబంధించిన విశ్వసనీయ సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు వారి భద్రతకు పూర్తి హామీ కల్పిస్తామని పేర్కొన్నారు. నిందితుడి అరెస్టుకు దారితీసే సమాచారాన్ని అందించే వారికి రూ.2,00,000 నగదు బహుమతి అందజేయనున్నట్లు వెల్లడించారు. నిందితుడికి సంబంధించిన ఏవైనా వివరాలు తెలిసిన వారు చేవెళ్ల పోలీస్ కంట్రోల్ రూమ్ 8712665324 నంబర్‌కు ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# చేనేత కార్మికులకు అండగా నిలుస్తాం

### – గజ్వేల్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు స్వర్గం రాజేశం

గజ్వేల్, 11 జూలై 2026 (విజన్ ఆంధ్ర) : పేద పద్మశాలీలు, చేనేత కార్మిక కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని గజ్వేల్ చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షులు స్వర్గం రాజేశం స్పష్టం చేశారు. శనివారం జరిగిన గజ్వేల్ చేనేత సహకార సంఘం కార్యవర్గ ఎన్నికల్లో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నిక అనంతరం నూతన అధ్యక్షులు స్వర్గం రాజేశం మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం, వారి సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను చిత్తశుద్ధితో లబ్ధిదారులకు చేరవేస్తామని హామీ ఇచ్చారు. చేనేత మిత్ర, నేతన్న భరోసా, నేతన్న పొదుపు వంటి పథకాల ద్వారా కార్మికులను ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న ముడి సరుకులు, నూలు, రసాయనాలు ప్రతి కార్మికుడికి అందేలా చూస్తామన్నారు. చేనేత కార్మికులకు వర్తించే రూ. 5 లక్షల బీమా వసతిని అర్హులందరికీ వర్తింపజేస్తామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సమిష్టి నిర్ణయాలతో సంఘ అభివృద్ధికి, చేనేత కార్మికుల సంక్షేమానికి శాయశక్తులా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, సంఘం



ఉపాధ్యక్షులు వల్లందాస్ సత్యనారాయణ, కార్యదర్శి ఎలగందుల రామచంద్రం, డైరెక్టర్లు జిల్లా భాగ్యలక్ష్మి, అమృతమ్మ, దొంతుల ప్రసాద్, పద్మశాలి సంఘం బాధ్యులు బింగి పురుషోత్తం, గాడిపల్లి అనూప్, రాజారాం, నేత నాగరాజు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా మొదటగా ఎన్నికల అధికారి గౌతమ్ కుమార్ వారికి గెలుపు ధృవీకరణ పత్రాలు అందజేయడం తో పాటు నూతన కార్యవర్గం చే ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు.

# ప్రతి అర్హుడికీ ఓటు హక్కు అందేలా ప్రత్యేక శ్రద్ధ

**-ప్రత్యేక ఓటరు జాబితా సవరణను సమన్వయంతో విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**-సూరారంలో ాx= కార్యక్రమంపై ఎన్నికల అధికారులతో సమీక్ష**

**-ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది అని వ్యాఖ్య**

**-బీఎల్ఓలు, బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచన**

**-18 ఏళ్లు నిండిన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని పిలుపు**

**-పారదర్శకంగా మార్పులు, చేర్పులు చేపట్టాలని అధికారులకు ఆదేశం**

**-రాజకీయాలకు అతీతంగా ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని సూచన**

సూరారం, జులై 11 (విజన్ ఆంధ్ర); ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, ఎన్నికల అధికారులు పరస్పర సమన్వయంతో నిర్వహించి విజయవంతం చేయాలని భారత రాష్ట్ర సమితి శాసనసభాపక్ష విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడం ఎన్నికల యంత్రాంగం అత్యంత బాధ్యతగా భావించాలని సూచించారు. కుత్బుల్లాపూర్



నియోజకవర్గంలోని సూరారం డివిజన్‌లో గల తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ కాలనీలోని బహుళ ప్రయోజనాల సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులతో సమావేశమై కార్యక్రమం అమలును సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చూడడంతో పాటు, అనర్హుల పేర్ల తొలగింపు, అవసరమైన మార్పులు, చేర్పులు పూర్తిస్థాయి పారదర్శకతతో చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజల్లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించడం ప్రజాప్రతినిధులు, అధికారులు, ఎన్నికల సిబ్బంది అందరి బాధ్యత అని పేర్కొన్నారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి దరఖాస్తులను సకాలంలో స్వీకరించి, వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. కొత్తగా పద్దెనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత, మహిళలు, అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారు తమ వివరాలను ఒకసారి పరిశీలించి అవసరమైతే సవరణలు చేయించుకోవాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తూ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు అందేలా ఎన్నికల యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి



**కీసర ఆర్డీఓ నల్లా వెంకట్ రెడ్డి**

**బోడుప్పల్ సర్కిల్ లో ఆయన డిప్యూటీ కమిషనర్ శైలజ,అధికారులతో కలిసి డిజిటైజేషన్ పర్యవేక్షణ**

మేడ్చల్ జిల్లా/బోడుప్పల్,జూలై 11(విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కీసర ఆర్డీఓ నల్లా వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో ఆయన డిప్యూటీ కమిషనర్ శైలజ,అధికారులతో కలిసి డిజిటైజేషన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల జాబితాలో ఈ నెల 24 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకమని అన్నారు.ఇంటింటి సర్వే, బూత్ స్థాయి అధికారుల పనితీరు, పేర్ల నమోదు, తొలగింపు,సవరణ ప్రక్రియలను ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు. మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని త్వరితగతిన పూర్తి చేసి ఈ నెల 24 నాటికి డిజిటైజేషన్ 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఏ ఒక్క అర్హుడు ఓటు హక్కు కోల్పోకుండా, అనర్హులు జాబితాలో చేరకుండా అధికారులు కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ఎన్యుమరేషన్ ఫారం అందజేసిన వారందరినీ ముసాయిదా జాబితాలో చేరుస్తామని, విచారణ లేకుండా ఎవరి పేరునూ తొలగించబోమని స్పష్టం చేశారు. తుది జాబితాపై అసంతృప్తి ఉంటే జిల్లా మేజిస్ట్రేట్ కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉ ంటుందన్నారు.పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణలో భాగంగా ఏ కేంద్రంలో 200 మందికి మించి ఓటర్లు ఉండక వాడదని ఆదేశించారు.డిప్యూటి కమిషనర్ మాట్లాడుతూ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఎన్యుమరేషన్ ఫారాల డిజివైజేషన్ శాతం పూర్తయినట్లు తెలిపారు. మిగిలిన ఫారాలు ఈరోజే పంపిణీ పూర్తి చేసి డిజిటైజేషన్ వేగవంతం చేస్తామన్నారు. ఈసీ ఆదేశాల ప్రకారం ఎలాంటి పొరపాట్లు లేకుండా కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని, మ్యాపింగ్ డేటా ఆధారంగా ఫారాలను సరిచూసి డిజిటైజేషన్ వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ వెంకటేశ్వర్లు,అధికారులు పాల్గొన్నారు.

### బొమ్మారెడ్డిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకు

# దరఖాస్తుల ఆహ్వానం

చౌటకూర్, జూలై 11 (విజన్ ఆంధ్ర):- చౌటకూర్ మండలంలోని బొమ్మారెడ్డిగూడెం గిరిజన బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి వివిధ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి గిరిజన సంక్షేమ శాఖ అధికారిక ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హులైన గిరిజన (ఎస్టీ) విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల వార్డెన్ భవాని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద గిరిజన కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఈ ఉచిత విద్యా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఖాళీ సీట్ల వివరాలు: - మూడో తరగతి -- 20 సీట్లు
- నాలుగో తరగతి -- 20 సీట్లు - ఐదో తరగతి -- 10 సీట్లు ఉచిత సదుపాయాలు: ఆశ్రమ పాఠశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు ప్రభుత్వం తరపున ఉచిత వసతి, పౌష్టికాహారంతో కూడిన భోజనం, నాణ్యమైన తెలుగు, ఆంగ్ల మాధ్యమ విద్య, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, యూనిఫాంలు తదితర అన్ని సౌకర్యాలను ఉచితంగా అందజేస్తామని వార్డెన్ భవాని తెలిపారు.

కావలసిన ధ్రువపత్రాలు: - కుల ధ్రువీకరణ పత్రం
- ఆదాయ ధ్రువీకరణ పత్రం - ఆధార్ కార్డు
- గత తరగతి స్టడీ సర్టిఫికేట్ లేదా బదిలీ ధ్రువపత్రం (టీసీ)
- పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు ప్రవేశాలకు ఆసక్తి గల విద్యార్థుల తల్లిదండ్రులు అవసరమైన ధ్రువపత్రాలతో బొమ్మారెడ్డిగూడెం ఆశ్రమ పాఠశాల కార్యాలయాన్ని నేరుగా సంప్రదించి దరఖాస్తు ఫారాలను సమర్పించాలని అధికారులు సూచించారు. నిబంధనల ప్రకారం ముందుగా దరఖాస్తు చేసిన వారికి ప్రాధాన్యత ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుందని వార్డెన్ స్పష్టం చేశారు.

### అమర గానకోకిల ఎస్. జానకి గారికి అశ్రు నివాళి

ఆనందంలోనూ, బాధలోనూ, భక్తిలోనూ, ప్రేమలోనూ ఆమె స్వరం ప్రతి మనసుకు తోడుగా నిలిచింది... ఈ రోజు ఆమె దేహం పంచ భూతాల్లో కలిసిపోయినా, ఆమె గళం మాత్రం ఉదయపు కోయిల గానంలా, సంధ్యా వేళ మధుర రాగంలా యుగ యుగాల పాటు సంగీత ప్రపంచంలో మార్మోగుతూనే ఉంటుంది. స్వరాలకు మరణం లేదు, వాటిని ఆలపించిన మహానుభావులు మాత్రమే మన కంటికి కనిపించరు. కానీ వారి కళ చిరంజీవిగా నిలుస్తుంది. ఆకాశంలో మరో నక్షత్రం వెలిగింది దేవలోకానికి మరో గానకోకిల చేరింది. భూమిపై మాత్రం ఆమె గానామృతం ఎన్నో తరాలకు స్ఫూర్తినిస్తూ, సంగీతా భిమానుల హృదయాల్లో శాశ్వతంగా నిలిచి ఉంటుంది, అమర గానకోకిల ఎస్. జానకి గారికి అశ్రుపూర్వక నివాళులు... గానం ఉన్నంత వరకు మీరు మా హృదయాల్లో చిరంజీవే....

శివ చరణ్ నాయుడు తరాల

# SIR ప్రక్రియను పర్యవేక్షించిన ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

**- ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి**

**- ఈ నెల 20 వరకే డెడ్ లైన్ పెట్టుకోండి**

**- ఎక్కడ కూడా అలసత్వం వహించొద్దు**

**- దూస్ గాం గ్రామ పంచాయతీలో SIR ప్రక్రియ పరిశీలన**

డిచ్‌పల్లి మండలం దూస్ గాం గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న SIR ప్రక్రియను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పర్యవేక్షించారు. ఈ మేరకు శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి ప్రక్రియను పరిశీలించారు.స్థానిక ఎమ్మార్వో నుండి పలు వివరాలు అడిగి తెలుసుకొని.. పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరికి ఎన్యూమరేషన్ ఫారం అందించి తిరిగి సేకరించేలా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు.

మండల వ్యాప్తంగా దాదాపు 60 శాతం దూస్ గాం లో సైతం 60-70 శాతం ప్రక్రియను పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో వంద శాతం ప్రక్రియను పూర్తి చేయాలని ఈ నెల 24 వ తేదీ వరకు గడువు ఉన్నప్పటికీ 20 లోపే డెడ్లైన్ పెట్టుకుని పూర్తి చేయాలని సూచించారు.

అటు వా×= ప్రక్రియలో సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులని అడిగి తెలుసుకున్నారు. అధికారులకు సహాయంగా దీూా లు సర్పంచ్



లు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఓటుహక్కు ప్రవాస్వామ్య దేశంలో అత్యంత విలువైనదని తెలిపిన ఎమ్మెల్యే.. ఏ ఒక్క ఓటు కూడా గల్లంతు కాకుండా సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు మెలగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబర్ సింగ్, మునిపల్లి సాయ రెడ్డి, అమృతపూర్ గంగాధర్, భాస్కర్ రెడ్డి, ఉమ్మాజి నరేష్, పొలసాని శ్రీనివాస్, తారాచంద్ నాయక్, రాంచందర్ గౌడ్, ఉమ్మాజి నరేష్, స్థానిక సర్పంచ్ సువర్ణ-వెంకటేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలి

**... నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ**

నిజామాబాద్ జూలై11:( విజన్ ఆంధ్ర) : జిల్లాలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను అర్బన్ పరిధిలో పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని నిజామాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జ్ లు, బిఎల్ఎ సూపర్‌వైజర్లకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఎస్ఐఆర్ ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో నూడా చైర్మన్ కేశ వేణు, ఎస్ఆర్ అర్బన్ కోఆర్డినేటర్ ఆకుల లలిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడి సొంత నియోజకవర్గమైన నిజామాబాద్ అర్బన్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడం ప్రతి నాయకుడి బాధ్యత అని అన్నారు. ఇందుకోసం ప్రతి డివిజన్‌కు మెంటర్లను నియమించామని తెలిపారు. డివిజన్‌లలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి పార్టీ నాయకులంతా అక్కడే అందుబాటులో ఉండి ఓటర్లకు దరఖాస్తు ఫారాలు నింపడంలో సహాయం చేయాలని సూచించారు. ప్రత్యేక శిబిరాలు నిర్వహించడంతో పాటు ప్రతి ఇంటికి వెళ్లి ఫారాలు సేకరించి వాటిని నింపించేందుకు



వాలంటీర్లను నియమించాలని ఆదేశించారు. కాంటెస్టెడ్ కార్పొరేటర్లు, కార్పొరేటర్లు, బిఎల్ఎ సూపర్‌వైజర్లు తమ తమ డివిజన్‌లలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రతి ఓటరికి అవసరమైన సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రత్నాకర్, జావీద్ అక్రమ్, అర్బన్ ఈఆర్ఓ కోఆర్డినేటర్ అబ్దుల్ వహీద్, డీసీసీ ఉపాధ్యక్షులు రత్నాకర్ గౌడ్,డీసీసీ కార్పొరేషన్ ఉపాధ్యక్షులు విజయ్ పాల్ రెడ్డి, సలీం,కోశాధికారి సకినాల శివతో పాటు కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జ్ లు, బిఎల్ఎ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణలో బీ.ఎల్.ఏలు క్రియాశీలకంగా వ్యవహరించాలి- కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచన

నిజామాబాద్, జూలై 11 : (విజన్ ఆంధ్ర )ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల నుండి ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణలో బూత్ లెవెల్ ఏజెంట్లు(బీఎల్ఏ) క్రియాశీలక పాత్ర పోషించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఇది కేవలం బూత లెవెల్ అధికారుల (బీఎల్ఓ) పని అని భావించకుండా, బీఎల్ఏ లు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. నిజామాబాద్ నగరంలోని 6వ డివిజన్ పరిధిలో గల భూలక్ష్మి మాత ఆలయం కమ్యూనిటి హాల్ లో శనివారం సాయంత్రం నగర మేయర్ కే.ఉమారాణితో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, బీ.ఎల్.ఓలు, బీ.ఎల్.ఏలు, సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్, బాల్కొండ, బోధన్, నిజామాబాద్ రూరల్, బాన్సువాడ నియోజకవర్గాల పరిధిలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ఆశించిన రీతిలో వేగవంతంగా సాగుతోందని, అర్బన్ నియోజకవర్గంలో మాత్రం మందకొడిగా ఉందని పవర్ పాయింట్ ప్రొజెక్టర్ ద్వారా గణాంకాలతో సహా వివరించారు. అర్బన్ సెగ్మెంట్ లోనూ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ వేగవంతం అయ్యేందుకు బీ.ఎల్.ఏలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, పూర్తిస్థాయిలో తోడ్పాటు అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని నొక్కి చెప్పారు. ముఖ్యంగా ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారంను బీ.ఎల్.ఓకు అందించేలా చూడాలన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రతి రోజు 50 ఎన్యూమరేషన్ ఫారంలు ఓటర్ల నుండి స్వీకరించి బీ.ఎల్.ఓలకు అందజేయవచ్చని సూచించారు. గడువు ముగింపు సమయం వరకు వేచి చూడకుండా, ముందుగానే ఎన్యూమరేషన్ ఫారంలు అందించేలా ఓటర్లకు అవగాహన కలిపించాలని అన్నారు. లేని పక్షంలో ఓటర్ల వివరాలను డిజిటలైజేషన్ చేయడానికి, అబ్సెంట్, షిఫ్టేడ్, డెత్/డబుల్ (ఏ.ఎస్.డీ) జాబితా రూపొందించడానికి సమయం సరిపోక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఓటర్లు వేగంగా తమ ఎన్యూమరేషన్ ఫారంలు అందించేలా బీ.ఎల్.ఏలు క్షేత్రస్థాయిలో తిరుగుతూ కృషి చేయాలని సూచించారు. ఓటర్లు తగిన వివరాలు తెలుసుకునేందుకు వీలుగా వారికి సహకారం అందించేలా నగరంలోని ప్రతి మున్సిపల్ సర్కిల్ పరిధిలో హెల్ప్ డెస్క్ లను కూడా ఏర్పాటు చేశామని అన్నారు. ఓటర్లు ఎన్నికల సంఘం వెబ్ సైట్ నుండి కూడా వివరాలు పొందవచ్చని సూచించారు. ఒకవేళ ఎవరికైనా గత ఎస్.ఐ.ఆర్ ఓటరు జాబితా వివరాలు తెలియకపోయినా సరే, వారు ఎన్యూమరేషన్ ఫారంపై కనీసం సంతకం చేసి గడువు తేదీ లోపు బీ.ఎల్.ఓలకు అందించాలన్నారు. అప్పుడే వారి పేరు ముసాయిదా ఓటరు జాబితాలో ఉంటుందని అన్నారు. ఒకవేళ ఎన్యూమరేషన్ ఫారం బీ.ఎల్.ఓలకు తిరిగి ఇవ్వకపోతే ఓటరు జాబితా నుండి పేరు గల్లంతు అవుతుందని కలెక్టర్ కరాఖండీగా తేల్చి చెప్పారు. ఎంతటి వారు అయినా, ఏ స్థాయిలో ఉన్నా సరే, ఎన్యూమరేషన్ ఫారం అందించాల్సిందేనని స్పష్టం చేశారు. ఎన్యూమరేషన్ ఫారంలో వివరాలు పొందుపర్చలేకపోయిన వారికి, తప్పుగా వివరాలు నమోదు చేసిన వారికి ముసాయిదా జాబితాను వెల్లడి చేసిన అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి నోటీసు ఇచ్చి, హియరింగ్ కు పిలుస్తారని కలెక్టర్ తెలిపారు. అప్పుడు వారు తగిన ధృవీకరణ పత్రాలు చూపిస్తే ఓటరు జాబితాలో పేరు నమోదు చేస్తారని అన్నారు. కానీ అసలుకే ఎన్యూమరేషన్ ఫారం తిరిగి ఇవ్వకపోతే మాత్రం ముసాయిదా ఓటరు జాబితానే పేరు ఉండదని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఓటరు, ప్రత్యేకించి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ఓటర్లు అందరూ తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారంలను బీ.ఎల్.ఓలకు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ దిశగా బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రత్యేక చొరవ చూపాలని, ఇప్పటివరకు కొంత జాప్యం జరిగి ఉండవచ్చని, ఇకనైనా అర్బన్ లో ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా కృషి చేయాలని హితవు పలికారు. ఈ సందర్భంగా బీ.ఎల్.ఏల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, కార్పొరేటర్లు స్రవంతి రెడ్డి, మల్లేష్ యాదవ్, వైష్ణవి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, నిజామాబాద్ నార్త్ తహసిల్దార్ హరికిషోర్, బీ.ఎల్.ఓలు, బీ.ఎల్.ఏలు, సూపర్వైజర్లు, స్థానిక ఓటర్లు పాల్గొన్నారు.

# దూలపల్లి రోడ్డు క్రెడిట్‌పై రాజకీయ రగడ

**-కాంగ్రెస్ వ్యాఖ్యలకు బీఆర్ఎస్ ఘాటు కౌంటర్**
**-ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండించిన బీఆర్ఎస్ నాయకులు**
**-రోడ్డు మంజూరుకు ఎమ్మెల్యే కృషి కారణమని స్పష్టం**
**-'రాజకీయ డ్రామాలతో ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు' అంటూ కాంగ్రెస్‌పై విమర్శలు**
**-వ్యక్తిగత విమర్శలు పునరావృతమైతే తీవ్రంగా ప్రతిస్పందిస్తామని హెచ్చరిక**



జీడిమెట్ల, జులై 11 (విజన్ ఆంధ్ర); జీడిమెట్ల--దూలపల్లి రహదారి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా కొందరు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌పై చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సుభాష్‌నగర్ డివిజన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు కాంగ్రెస్ నాయకత్వంపై ఘాటైన విమర్శలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, "ప్రజా సమస్యల పరిష్కారం కంటే ప్రచారానికే కాంగ్రెస్ నాయకులు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ఏ సందర్భానికైనా రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారు" అని విమర్శించారు. దూలపల్లి--జీడిమెట్ల రహదారి మంజూరుకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పలుమార్లు సంబంధిత శాఖ మంత్రిని కలిసి ప్రత్యేకంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఆ వాస్తవాన్ని విస్మరించి ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు పనులకు తమదే కృషి అన్నట్లుగా ప్రచారం చేసుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని ఆరోపించారు. మాజీ కార్పొరేటర్ శ్రీశైలం గౌడ్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ప్రజల తీర్పుతోనే నాయకులు గెలుస్తారని, వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని అన్నారు. ప్రజల మద్దతుతో ఎన్నికైన ప్రజాప్రతినిధుల కృషిని తక్కువ చేసి మాట్లాడడం సమంజసం కాదని పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయాలపై స్పందిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కంటే ప్రచారానికే అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే, తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ నాయకులకు హెచ్చరించారు. రాజకీయ విమర్శలు హుందాగా ఉండాలని, వ్యక్తిగత దూషణలకు పాల్పడితే బీఆర్ఎస్ శ్రేణులు ప్రజాస్వామ్యబద్ధంగా గట్టి సమాధానం ఇస్తాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సుభాష్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, బలరాం రెడ్డి, కోలా శ్రీకాంత్, గుంజ తిరుపతి, వెంకట్ రెడ్డి, ఆర్‌జీకే అధ్యక్షుడు శివగౌడ్, తలారి ప్రభాకర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వేపల్లి గ్రామానికి ఎస్సీ కాలనీ 15 ఇళ్ల మంజూరు..

**- మంత్రి దామోదర రాజనర్సింహకు గ్రామస్తుల కృతజ్ఞతలు**



చౌటకూర్ జులై 11 (విజన్ ఆంధ్ర):- మండల పరిధిలోని సర్వేపల్లి గ్రామానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం ఎస్సీ కాలనీ 15 ఇళ్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నందికంటి రామచంద్ర రెడ్డి మంత్రి దామోదర రాజనరసింహ కలిసి, గ్రామంలోని ఎస్సీ కాలనీలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు 15 ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ వినతికి సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే 15 ఇళ్లను మంజూరు చేశారు. దీంతో ఎస్సీ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నందికంటి రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ, మంత్రి దామోదర రాజనర్సింహ సర్వేపల్లి గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జన జాగరణ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**-జూలై 17న జిల్లా కేంద్రంలో భారీగా పాల్గొనాలని పిలుపు**

మల్దకల్ జూలై 11( విజన్ ఆంధ్ర) : సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు కోసం చేపట్టనున్న జన జాగరణ యాత్ర పోస్టర్ను జోగులాంబ గద్వాల్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, మల్దకల్ మండల్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి ల ఆధ్వర్యంలో శనివారం రోజు మల్దకల్ హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయుల సమావేశంలో కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ జన జాగరణ యాత్ర జూలై 11న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ప్రారంభమై, జూలై 17న జోగులాంబ గద్వాల్ జిల్లాకు చేరుకుని, జూలై 30న యాదాద్రి భువనగిరి జిల్లాలో ముగుస్తుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వరంగల్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ ఎన్నికల హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జన జాగరణ యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూలై 17న మధ్యాహ్నం 2 గంటలకు గద్వాల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే యాత్రలో సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈవో సురేష్, అమర్వాయ స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ నరేష్, ఎస్టీయు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, సీపీఎస్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆంజనేయులు , సిపిఎస్ మండల అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, తపస్ మండల ప్రెసిడెంట్ మల్లేష్,ఎస్టిటియు మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, నాగేశ్వరరావు,శంకర్,నల్లన్న, శాంతన్న, తిమ్మప్ప,జాకీరు హుస్సేన్, రాజ్ కుమార్,గోవింద్, విక్టోరియా, హరిప్రియ, లలిత తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని యువతి మృతి

లక్షెట్టిపేట జులై, 11 (విజన్ ఆంధ్ర ) మండలంలోని చందారం గ్రామానికి చెందిన తుమ్మ అర్చన అనే 21 సంవత్సరాల యువతి ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందిందని . ఎస్సై గోపతి సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం,మృతురాలు గత కొంతకాలంగా ఒక వ్యక్తిని ప్రేమించగా తన ప్రేమ విఫలం కావడంతో మృతురాలు అర్చన దిగులుగా బాధపడుతూ ఉండేది. ఇంట్లో వాళ్ళు ఆమెను ఓదార్చేవాళ్ళు. ఈరోజు మృతురాలి తండ్రి ఆటో నడుపుకునేందుకు వెళ్లగా,మృతురాలు తల్లి తమ్ముడు ఇద్దరు కాలనీలో ఆలయానికి వెళ్లారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న యువతి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలు తల్లి తుమ్మ భారతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూహెచ్‌లో మరో మైలురాయి..

**- యూనివర్సిటీ బస్సు, అత్యాధునిక ప్రయోగశాలల ప్రారంభం**
**- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం ప్రారంభించారు**
**- టోషిబా ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్**
**- జేఎన్‌టీయూహెచ్ సుల్తాన్‌పూర్ క్యాంపస్‌లో కళాశాల బస్సులు, మూడు ఆధునిక ప్రయోగశాలల ప్రారంభం**
**- అందోల్ క్యాంపస్ నిర్మాణానికి రూ.57 కోట్లు మంజూరైనట్లు వెల్లడించిన మంత్రి, భవనాల నిర్మాణానికి సంబంధించిన**

చౌటకూర్ జూలై 11 (విజన్ ఆంధ్ర ) : చౌటకూర్ మండలం పరిధిలోని సుల్తాన్పూర్ జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కళాశాల ఆఫ్ ఇంజినీరింగ్, సుల్తాన్‌పూర్ క్యాంపస్ మరో మైలురాయిని చేరుకుంది. విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కళాశాల బస్సులతో పాటు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన మూడు ఆధునిక ప్రయోగశాలలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం ప్రారంభించారు. ప్రారంభించిన ప్రయోగశాలల్లో వీఎల్ఎస్ఐ సిస్టమ్ డిజైన్ అండ్ సిమ్యులేషన్ ల్యాబొరేటరీ, స్మార్ట్ కంప్యూటింగ్ ల్యాబొరేటరీ, కంప్యూటర్ అప్లికేషన్స్ ఇన్ ఫార్మసీ ల్యాబొరేటరీ ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ ఆర్. పాండు, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అత్యాధునిక మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సుల్తాన్‌పూర్ క్యాంపస్ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, కొత్త ప్రయోగశాలలు విద్యార్థులకు ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానంపై ప్రాయోగిక అవగాహన కల్పించడంతో పాటు ఉపాధి అవకాశాలను పెంచుతాయని తెలిపారు. తోషిబా ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా రెండు కళాశాలలకు బస్సులను అందించడం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు. ఈ బస్సుల ద్వారా విద్యార్థులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా సదుపాయం అందుబాటులోకి వస్తుందని చెప్పారు.

కొత్తగా ప్రారంభించిన ప్రయోగశాలల్లో సెమీకండక్టర్ టెక్నాలజీ, వీఎల్ఎస్ఐ డిజైన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ), సైబర్ సెక్యూరిటీ వంటి అత్యాధునిక రంగాల్లో విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పరిశోధన, ఆవిష్కరణలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధికి ఈ ప్రయోగశాలలు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం సుల్తాన్‌పూర్ క్యాంపస్‌లో ప్రతిపాదిత క్లాక్ టవర్ నిర్మాణ స్థలాన్ని మంత్రి పరిశీలించి, నిర్మాణ రూపకల్పన, వ్యయ అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. క్లాక్ టవర్ విద్యార్థుల్లో సమయపాలన, క్రమశిక్షణకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. అలాగే జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కళాశాల ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, అందోల్ క్యాంపస్ నిర్మాణానికి రూ.57 కోట్లు మంజూరైనట్లు వెల్లడించిన మంత్రి, భవనాల నిర్మాణానికి సంబంధించిన స్ట్రక్చరల్ డిజైన్‌ను వెంటనే సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం--పరిశ్రమ--విద్యాసంస్థల భాగస్వామ్యంతోనే ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఆవిష్కరణలు, నైపుణ్యాలున్న విద్యార్థులను తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ డైరెక్టర్ డా. ఎ. దామోదరం, చీఫ్ ఇంజనీర్ డా. ఎస్. శ్రీనివాసులు, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డా. సునీత రెడ్డి, యూనివర్సిటీ కళాశాల ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా. ఎస్. విశ్వనాథ రాజు, వైస్ ప్రిన్సిపాల్ డా. వై. రాఘవేందర్ రావు, చౌటకూర్ తాసిల్దార్ నామాల కిష్టయ్య, డిప్యూటీ అనుదీప్, ఆర్ ఐ ప్రవీణ్ కుమార్, విభాగాధిపతులు, గ్రామ సర్పంచులు నంది కంటి రామచంద్ర రెడ్డి, గణేష్, పార్కుల రామ్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, రాజశేఖర్, జైపాల్ నాయక్, మల్లారెడ్డి, గొల్ల మల్లేశం, ఉపసర్పంచ్ లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ,అధ్యాపకులు, విద్యార్థులు, తోషిబా సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ నులిపురుగుల దినోత్సవ నిర్వహణ,విద్యార్థుల నమోదు, ఆన్‌లైన్ డేటాపై ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం

మల్దకల్ జూలై 11 (విజన్ ఆంధ్ర); మండల విద్యాశాఖ అధికారి (వీజుూ) శ్రీ జి. సురేష్ అధ్యక్షతన శనివారం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ లో ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (చీఖ్ఙశీఝశ్రీ ణవఌశీతీఎఙఅస్త్ర ఝఎ) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ఖీ=ూ సంబంధిత అంశాలు, పాఠశాలల్లో విద్యార్థుల నమోదు (జుఅతీశీశ్రీశ్రీ–ఎవత్) పెంపు, అలాగే ఆన్‌లైన్ డేటా నమోదు, నవీకరణ మరియు ధృవీకరణ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా వీజుూ శ్రీ జి. సురేష్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని, విద్యార్థుల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆన్‌లైన్ డేటాను ఎలాంటి పొరపాట్లు లేకుండా సకాలంలో నవీకరించాలని సూచించారు. అలాగే చీణణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రతి అర్హ విద్యార్థికి సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో డాక్టర్ శ్రీధర్,అమరవాయి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు
నరేష్, జి హెచ్ ఎమ్ ఓబులేష్,మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల దినోత్సవ నిర్వహణ, విద్యార్థుల నమోదు

**ఆన్‌లైన్ డేటాపై ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం**

మల్దకల్ జూలై 11 (విజన్ ఆంధ్ర) ; మండల విద్యాశాఖ అధికారి (వీజుూ) శ్రీ జి. సురేష్ అధ్యక్షతన శనివారం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ లో ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (చీఖ్ఙశీఝశ్రీ ణవఌశీతీఎఙఅస్త్ర ఝఎ) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ఖీ=ూ సంబంధిత అంశాలు, పాఠశాలల్లో విద్యార్థుల నమోదు (జుఅ–తీశీశ్రీశ్రీఎవత్) పెంపు, అలాగే ఆన్‌లైన్ డేటా నమోదు, నవీకరణ మరియు ధృవీకరణ అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా వీజుూ శ్రీ జి. సురేష్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని, విద్యార్థుల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆన్‌లైన్ డేటాను ఎలాంటి పొరపాట్లు లేకుండా సకాలంలో నవీకరించాలని సూచించారు. అలాగే చీణణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రతి అర్హ విద్యార్థికి సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో డాక్టర్ శ్రీధర్,అమరవాయి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు
నరేష్, జి హెచ్ ఎమ్ ఓబులేష్,మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందడమే లక్ష్యం: తహశీల్దార్ ఝాన్సీ రాణి

మల్దకల్ జూలై 11 (విజన్ ఆంధ్ర) ; మల్దకల్, జూలై 11:అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మల్దకల్ తహశీల్దార్ ఝాన్సీ రాణి ఆదేశించారు. శనివారం మండలంలోని నీలిపల్లి గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ–2026 (ూ=) ప్రక్రియను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల పరిధిలోని వార్డులలో విధులు నిర్వహిస్తున్న బీఎల్ఓల పనితీరును ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం బీఎల్ఓలు, బీఎల్ఏలతో మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.



**ప్రజలు నిర్లక్ష్యం వీడాలి:**

సొంత ఊరిలో అందుబాటులో లేనివారు, ఇటీవల ఇళ్లు మారిన కుటుంబాలు, ఓటర్ లిస్టులో పేరు లేదని ఆందోళన చెందుతున్న అర్హులైన ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు. ఓటు హక్కుపై ప్రజలు నిర్లక్ష్యం వీడాలని, అర్హులు ఎట్టిపరిస్థితుల్లోనూ ఓటును కోల్పోవద్దని పిలుపునిచ్చారు. తగిన అవగాహనతో వెంటనే ఆన్‌లైన్ ఎన్యుమరేషన్‌లో భాగస్వాములు కావాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అలాంటి వారిని గుర్తించి, పూర్తి వివరాలతో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు నమోదైన ఓటర్ల వివరాల రికార్డులను ఆమె ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మహేందర్, సీనియర్ అసిస్టెంట్ కరీం, జీపీఓలు, బీఎల్ఓలు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విధులకు ఆటంకం

గోపాలపేట జూలై 11(విజన్ ఆంధ్ర): నలుగురికి 14 రోజుల జుడీషియల్ రిమాండ్ గోపాల్‌పేట, జూలై 11:రాత్రి వేళల్లో బహిరంగ ప్రదేశంలో గొడవ చేస్తూ, ప్రశ్నించిన పోలీస్ అధికారులతో దురుసుగా ప్రవర్తించిన నలుగురు వ్యక్తులకు వనపర్తి కోర్టు 14 రోజుల జుడీషియల్ రిమాండ్ విధించింది. పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 9వ తేదీ రాత్రి గోపాల్‌పేట ఎస్ఐ డి. శశిధర్ తన సిబ్బందితో కలిసి మున్ననూర్ గ్రామంలో నైట్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, రామకృష్ణ కిరాణం షాప్ వద్ద కొందరు వ్యక్తులు పబ్లిక్ న్యూసెన్స్ సృష్టిస్తూ కనిపించారు. అక్కడి నుంచి వెళ్ళిపోవాలని ఎస్ఐ ఆదేశించగా, నిందితులు పోలీసులతో దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగించారు. ఈ దృశ్యాలన్నీ మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేసి, ఈ ఘటనపై కేసు నమోదు చేసిన గోపాల్‌పేట పోలీసులు, శనివారం మున్ననూర్ గ్రామానికి చెందిన దండు చంద్రయ్య (57), మండ్ల



బాలరాజు (51), ఎర్ర శాంతన్న (50), అడ్డకుల ఆంజనేయులు (61)లను అరెస్ట్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేసి, వనపర్తి కోర్టులో హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించి మహబూబ్‌నగర్ జిల్లా జైలుకు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

పోలీసుల హెచ్చరిక: చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు

# నేడు అయిజ లో పలు కాలనీకు పవర్ కట్- ఏడిఈ.నీలి గోవిందు



అయిజ జులై 11 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో నాణ్యమైన విద్యుత్ సరఫరాలో భాగంగా ఆదివారం ఐ పి డి ఎస్ అయిజ సబ్ స్టేషన్ నుంచి వెళ్లు 11 కేవీ టౌన్ –2 ఫీడర్పై చెట్ల కొమ్మల వల్ల విద్యుత్ అంతరాయం కలిగించే వాటిని తొలగించేందుకు ఆదివారం ఉదయం 7:00 నుంచి 10:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ నీలి గోవిందు శనివారం తెలిపారు. భరత్ నగర్, నరసింహ కాలనీ, టీచర్స్ కాలనీ, న్యూ బస్టాండ్ ఎస్బీఐ ఏరియా లలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

# ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించడమే బూత్ స్థాయి అధికారుల బాధ్యత

**-ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**

**-ఘట్‌కేసర్‌లో ఎన్యుమరేషన్ కేంద్రాల ఆకస్మిక తనిఖీ**

**-ఫారాల స్వీకరణతో పాటు వెంటనే డిజిటలీకరణ చేయాలని ఆదేశం**

**-ఓటర్ల సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేయాలని సూచన**

**-ప్రతి అర్హ ఓటరికి సహకారం అందించాల్సిన బాధ్యత బూత్ స్థాయి అధికారులదే**

**-కీసర రెవెన్యూ డివిజనల్ అధికారితో కలిసి సమీక్ష**

**-పారదర్శకంగా, వేగవంతంగా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తి చేయాలని ఆదేశం**

కుత్బుల్లాపూర్, జూలై 11 (విజన్ ఆంధ్ర): ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలను పూరించే విషయంలో ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించడం బూత్ స్థాయి అధికారుల ప్రధాన బాధ్యత అని మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. ప్రతి అర్హ ఓటరు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఫారాలను సమర్పించేలా అధికారులు చొరవ చూపాలని సూచించారు. శనివారం ఘట్‌కేసర్ మండలంలోని ఎదులాబాద్ ఎన్ఎస్సీ నగర్‌లో ఏర్పాటు చేసిన ఎన్యుమరేషన్ కేంద్రాలను కీసర రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటరెడ్డితో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు. అక్కడ కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిశితంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫారాల స్వీకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంతో పాటు స్వీకరించిన దరఖాస్తులను వెంటనే అంకీకరించాలన్నారు. ఫారాలు పూరించే విధానంపై ఓటర్లకు స్పష్టమైన అవగాహన కల్పించి, వారి సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేయాలని బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా ఖచ్చితత్వమే ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమని పేర్కొన్న ఆయన, ప్రతి అర్హ ఓటరు వివరాలు తప్పులు లేకుండా నమోదు కావడానికి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఘట్‌కేసర్ మండల తహసీల్దార్ చంద్రశేఖర్, సహాయ ఎన్నికల నమోదు అధికారులు, బూత్ స్థాయి అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# కుంగిపోయిన రోడ్డుకు కౌన్సిలర్ చొరవతో కల్వర్టు పూర్తి



బెల్లంపల్లి జులై 11 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణం బెల్లంపల్లి బస్తీ 19వ వార్డులో రోడ్డు కుంగిపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడిన నేపథ్యంలో చేపట్టిన, కౌన్సిలర్ సిమ్రాన్ చొరవతో కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టారు, పనులు పూర్తి కావడంతో శనివారం బీఆర్ఎస్ కౌన్సిలర్ సిమ్రాన్ రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి కల్వర్టును ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం తమ బాధ్యత అని అన్నారు. కల్వర్టు పూర్తవడంతో స్థానికులు, విద్యార్థులు, వాహనదారులకు సురక్షితమైన రాకపోకలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. వర్షాకాలంలో ఆటంకం లేకుండా ప్రయాణం సాగేందుకు ఉపయోగపడుతుందన్నారు.

వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ అభివృద్ధి పనులు కొనసాగిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో బస్తి పెద్దలు పులిపాక మోహన్, ఐల్లా భూమయ్య, సాహిల్, సత్యనారాయణ గౌడ్, పోషం, బీఆర్ఎస్ కార్యకర్తలు బోగే అనిల్, ఖలీమ్, జమ్మికుంట రాజు, ముబీన్, పవన్, గోపి, రమాకాంత్, సునీల్, శేఖర్, జమీర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులకు తెలంగాణ అడ్డాగా మారింది



బిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దైవాలగూడలో ఆరుగురిని హత్య చేసిన పోక్సో కేసు నిందితుడు బాధితులను పరామర్శించేందుకు వెళుతున్న బీఆర్ఎస్ నేతల అరెస్ట్ శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ కు తరలింపు నిందితుడు ఇప్పటికీ పరారీలో ఉండటం దారుణమన్న నేతలు

శంకర్‌పల్లి; జులై 11: (విజన్ ఆంధ్ర): రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని దైవాలగూడలో పోక్సో కేసు కక్షతో......... ఆరుగురిని హత్య చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తాజాగా ఈ కేసు బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు శనివారం వెళుతున్న బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, పటోళ్ల కార్తీక్ రెడ్డి వంటి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చేవెళ్ల, శంకర్‌పల్లి ప్రాంతాల్లో ఈ అరెస్టులు జరిగాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రం పోక్సో కేసులకు అడ్డాగా మారిందని మండిపడ్డారు. ప్రభుత్వం నిందితుడిని అరెస్టు చేయకుండా బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేస్తోందని ప్రవీణ్ కుమార్ విమర్శించారు. నిందితుడు ఇంకా పరారీలో ఉండటం దారుణమని అన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని, బాధ్యులైన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది. ఈ కార్యక్రమంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేంద్ర రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ధర్మానగారి గోవర్ధన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్, నాయకులు వాసుదేవ్ కన్న, ప్రభు, మహేందర్ రెడ్డి, అశోక్ గౌడ్ పాల్గొన్నారు.



# ఎస్సై బాలకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన కొండపాక సర్పంచ్

సిద్దిపేట జిల్లా, 11 జూలై 2026 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై)గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బాలకృష్ణను శనివారం కొండపాక గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయనను కలిసి, కొండపాక గ్రామ ప్రజల తరఫున శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎస్సై బాలకృష్ణకు పుస్తకాలు, పెన్నులు అందజేసి శుభాకాంక్షలు తెలుపుతూ స్వాగతం పలికారు. శాంతిభద్రతల పరిరక్షణలోనూ, ప్రజా సేవలోనూ ఆయన మరింత ఉన్నత స్థాయికి రాణించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంచాల శ్రీనివాస్, మొదటి వార్డు సభ్యులు మంచాల యాదగిరి, మూడవ వార్డు సభ్యులు బుద్ధి భాస్కర్, మారబోయిన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క, సారలమ్మ మొక్కలు తీర్చిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

**- కుటుంబ సభ్యులతో కలిసి వన దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన వెడ్మ బొజ్జు**

ఉట్నూర్, జులై 11, (విజన్ ఆంధ్ర) : ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఈరోజు మేడారంలో సమ్మక్క- సారలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబసమేతంగా మొక్కును తీర్చుకున్నారు, మేడారం సమ్మక్క - సారలమ్మల ఆశీర్వాదంతోనే తాను ఈ స్థాయిలో ఉన్నానని, గతంలో ఎన్నికలకంటే ముందు మొక్కుకున్నాందున ఈరోజు కుటుంబ సమేతంగా కలిసి మొక్కులు చెల్లించుకున్నాను అని అన్నారు.

# ఎస్ఐఆర్--2026ను పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

బెల్లంపల్లి జులై 11 విజన్ ఆంధ్ర: ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని కాసిపేట మండలం దేవాపూర్ లో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను మండల తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని, ఈనెల 24వ తేదీ వరకు పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు, సూపర్వైజర్లు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పని చేయాలని, ఓటరు జాబితాలో నమోదు చేసే దిశగా ఇంటింటా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామంలోని 4 వార్డులను సందర్శించి ఇంటింటి సర్వే, ఎన్యూమరేషన్ ఫారాల పూరింపు ప్రక్రియను పరిశీలించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు చేయాలని, ఫారాల పరిశీలనలో పూర్తి పారదర్శకత పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలలో మరింత విశ్వాసం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను మండల విద్యాధికారితో కలిసి సందర్శించి రిజిస్టర్లు, విద్యార్థుల హాజరు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యాభ్యాసం, వసతి, భోజనం, త్రాగునీటి సౌకర్యం, పారిశుధ్యం, ఇతర సౌకర్యాలపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు, ఇతర అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యత, మెనూ అమలు తీరును పరిశీలించారు. తెలంగాణ మోడల్ స్కూల్ ను సందర్శించి తరగతి గదులు, గ్రంథాలయం, పాఠశాల ఆవరణను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులలో అభ్యాస నైపుణ్యాలు పెంపొందేలా నాణ్యమైన బోధన అందించాలని, గ్రంథాలయాన్ని సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన విద్యపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించి విద్యార్థుల నమోదు పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని తెలిపారు.

అనంతరం బెల్లంపల్లి మండలం రవీంద్ర నగర్, బూదఖుర్ద్ గ్రామపంచాయతీలలోని కాశిరెడ్డిపల్లి లలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ నెల 24వ తేదీలోగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించి స్పష్టంగా నమోదు చేయాలని, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు తప్పనిసరిగా నమోదు అయ్యేలా సృష్టి సారించాలని తెలిపారు. మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలురు, బాలికల పాఠశాలలు, కళాశాలలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యార్థుల హాజరు, పరిసరాలు, భోజనశాల, తరగతి గదులు పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులలో అభ్యసన నైపుణ్యాలను పెంపొందించేలా విద్యా బోధన చేయాలని, విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.